
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

# ఆదివారం

16.6.2024



# చైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు
చైర్మన్, నేటి దిన పత్రిక సూర్య

**వైసీపీ అధినేత జగన్ ఇంటికి సమీపంలోని రోడ్డుపై ఉన్న ఆంక్షలు ప్రభుత్వం ఎత్తివేసింది. ఇకపై అక్కడ ప్రజలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించవచ్చని స్పష్టం చేసింది. దీంతో ఉదయాన్ని రోడ్డుపై ఉన్న బారికేడ్లను పోలీసులు తొలగించారు. రాకపోకలకు మార్గాన్ని సుగుమం చేశారు. మీరేమంటారు** **– పట్నాన రాజశేఖర్, హైదరాబాద్**

మీరన్నది నిజమే రాజ శేఖర్ గారూ... ఉండవల్లి నుంచి మంగళగిరి వెళ్లేందుకు ఉన్న రోడ్డును జగన్ సీఎం అయ్యాక మూసివేయించారు. ఎన్నో ఏళ్ల నుంచి ఆ మార్గంలో రాకపోకలు సాగించే ప్రజలు ఈ నిర్ణయంతో ఇబ్బందులు పడ్డారు. ఈ రోడ్డు నిర్మాణం కోసం అప్పట్లో సమీపంలోని ఇళ్లను కూడా తొలగించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. రోడ్డు కోసం తొలగించిన ఇళ్లలో ఉన్న వారికి నిధులు చెల్లింపులో కూడా సరిగా వ్యవహరించలేదని ఇదేంటని అడిగిన వారిపై కేసులు కూడా పెట్టారని ఆరోపణలు అప్పట్లో వినిపించాయి. శివశ్రీ అనే మహిళ ఇంటిని రాత్రికి రాత్రే తొలగించడం అప్పట్లో పెను దుమారం రేపింది. ఇలా కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన రోడ్డుపై సామాన్యుల రాకపోకలు నిషేధించారు. సీఎంగా ఉన్న జగన్ భద్రతకు ముప్పు వాటిల్లుతుందని అందుకే ఆ రోడ్డుపై బారికేడ్లు పెట్టి ప్రజలను రానివ్వలేదు. ఇది చూస్తే... తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం కూడా తన క్యాంపుకార్యాలయం చుట్టూ ఇనుపకంచెలు ఏర్పాటు చేసుకుని శత్రుదుర్భేర్య కోటగా మార్చుకున్నట్టు జగన్ క్యాంపు కార్యాలయం కూడా కనిపించింది. తాజాగా తెలంగాణలో వచ్చిన రేవంత్ సర్కారు ఇనుపకంచలను తొలించడంతో బేగంపేట–పంజాగుట్టల నడుమ కొంత వెసులు బాటు దక్కింది. అటు ఏపీలోనూ ఇన్నాళ్లూ జగన్ నివాసం పరిసర ప్రాంతాల్లో భారీ కేడ్లతో, ఇనుప కంచెలతో మూసివేసిన రోడ్లకు ఇప్పుడు విముక్తి లభించింది. పోలీస్ ఆంక్షలతో జగన్ నివాస సమీపంలో పరిసర ప్రాంత ప్రజలు రాకపోకులకు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. నారా లోకేష్ మంత్రి అయ్యాక ఆ ప్రాంత ప్రజలు చాలా మంది వచ్చి ఈ విషయంపై ఫిర్యాదు చేశారు. ప్రజాసమస్యల పరిష్కారంలో భాగంగా ఈ రోడ్డుపై ఉన్న ఆంక్షలు ఎత్తివేస్తూ నిర్ణయంతీసుకున్నారు. దీనికి స్థానిక ప్రజలు లోకేష్‌కు ధన్యవాదాలు తెలపటం గమనార్హం. జగన్ ఇంటి పొరుగు వారు సైతం తమ అపార్టు మెంట్ల నుంచి బైటకు రావటం కానీ, వెళ్లేప్పుడు కానీ ఎదుర్కొన్న ఇబ్బందులు తొలగినట్టే... అలాగే వివిధ ప్రాంతాల నుంచి విజయవాడ వెళ్లే సాధారణ వర్తకులు, కూలీలకు మార్గం సుగమం అయ్యిందనే చెప్పాలి.


**ఆంధ్రప్రదేశ్ లో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. తెలుగు సినిమాకు చెందిన పవర్ స్టార్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. సామాజిక సమీకరణాల నేపథ్యంలో, సంకీర్ణ ప్రభుత్వాలు వచ్చిన తరుణంలో నాయకులకు ఈ పదవిని ఇచ్చే సంప్రదాయం ఉంది. ఈ పదవిని పార్టీలోని అత్యంత సీనియర్ నేతకు కూడా కేటాయించారు. డిప్యూటీ సీఎంకు ఎంత అధికారం ఉంటుంది. ఆయనకు ఉన్న హక్కులు ఏంటి, దీనిపై భారత రాజ్యాంగం ఏం చెబుతుందో చెప్పండి**

**– వేములవాడ విజయశాంతి, విజయనగరం**

అవును విజయగారూ... గతంలో ఇదే రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా అత్యధికంగా 5 మందిని డిప్యూటీ సీఎంలను చేశారు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. గత 10 ఏళ్ల నుంచి ఈ రకమైన ట్రెండ్ తెరపైకి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లో డిప్యూటీ సీఎం చేసే ట్రెండ్ పెరిగింది. రాజకీయాల్లో డిప్యూటీ సిఎం పదవి రాజకీయంగా ఒక స్థాయిని పెంచేందుకు దోహదపడుతుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 163(1) ప్రకారం, గవర్నర్ తన విధుల నిర్వహణలో సహాయం చేయడానికి లేదా సలహా ఇవ్వడానికి ముఖ్యమంత్రి నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది. ముఖ్యమంత్రిని గవర్నర్ నియమిస్తారని, ముఖ్యమంత్రి సలహా మేరకు ఇతర మంత్రులను నియమించి ప్రమాణస్వీకారం చేయిస్తారు. ఈ విషయాన్ని భారత రాజ్యాంగం స్పష్టంగా చెబుతోంది. కానీ డిప్యూటీ సీఎం పదవి గురించి రాజ్యాంగంలో ఎక్కడాప్రస్తావన లేదు. అందుకే డిప్యూటీ సీఎం పదవితో పాటు వివిధ శాఖలను కేటాయించి మంత్రివర్గంలో చోటు కల్పిస్తారు. తద్వారా అయనకు కూడా ప్రత్యేక ప్రోటోకాల్, భద్రత లభిస్తాయి. క్యాబినెట్ మంత్రుల మాదిరిగానే డిప్యూటీ సీఎం జీతం, ఇతర అలవెన్సులు పొందుతారు. అవసరమైతే ముఖ్యమంత్రి కొన్ని ప్రత్యేకమైన భద్రతను కేటాయించవచ్చు. జీతంవిషయంలో కూడా ఉంటుంది. రాష్ట్రంలోని క్యాబినెట్ మంత్రు లకు సమానంగా పరిగణించబడతారు. డిప్యూటీ సీఎంకు నిర్దిష్టమైన ఆర్థిక లేదా పరిపాలనా అధికారాలు ఉండవు. ఆయనను ముఖ్యమంత్రి నియమిస్తారు. రాజకీయ సమీకరణాలు మారితే డిప్యూటీ సీఎంను తొలగించే లేదా భర్తీ చేసే హక్కు ముఖ్యమంత్రికి ఉంటుంది. ఉపముఖ్యమంత్రి అనే పదవికి సంబంధించి రాజ్యాంగంలో ఎక్కడా ప్రస్తావించలేదు కనుక చట్టబద్ధంగా డిప్యూటీ సీఎం ఏమీ చేయలేరు. ఇక ర్యాంక్, అలవెన్సుల పరంగా డిప్యూటీ సీఎం పదవి కేబినెట్ మంత్రితో సమానం. డిప్యూటీ సీఎం పదవి రెండో అత్యున్నత పదవిగా చెబుతూ ఉంటారు. రాజ్యాంగబద్ధమైన పదవి కానందున, దానికంటూ ప్రత్యేక పాత్ర, పని గురించి స్పష్టత ఇవ్వలేదు. వీరికి ఇతర కేబినెట్ మంత్రుల మాదిరిగానే శాఖలు కేటాయిస్తారు.ఇది కేవలం రాజకీయ వ్యవస్థలో ఏర్పాటు చేసుకున్న ఒక భాగం కాబట్టి ముఖ్యమంత్రి వద్దకు చేరే ప్రతి ఫైళ్లు డిప్యూటీ సీఎం ద్వారా వెళ్లేందుకు అవకాశం ఉండదు. అదే ప్రభుత్వ ఉద్యోగాల పరంగా చూస్తే ఏదైనా శాఖకు సంబంధించిన డైరక్టర్ వద్దకు ఫైల్ వెళ్లాలంటే డిప్యూటీ డైరక్టర్ ద్వారానే వెళ్తుంది. ముందు డిప్యూటీ డైరక్టర్ పరిశీలించిన తరువాత డైరక్టర్ వాటిని ఫైనల్ వెరిఫికేషన్ చేసి ఆమోదిస్తారు. డిప్యూటీ సీఎం తనకు బాధ్యతలు అప్పగించిన శాఖల ఫైళ్లను మాత్రమే చూస్తారు. మంత్రి మండలిలో డిప్యూటీ సీఎం పదవి రెండో అత్యున్నత పదవి అయినప్పటికీ, ఒక వేళ ముఖ్యమంత్రి ఏవైనా అనివార్యకారణాల వల్ల రాష్ట్రంలో లేకపోతే.. స్వయంగా నిర్ణయాలు తీసుకునే అధికారం ఉండదు. ఒక వేళ వాటిని తీసుకున్నా అవి చెల్లుబాటు కావు. అయితే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటే ముఖ్యమంత్రి స్థానంలో డిప్యూటీ సీఎం కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించవచ్చు.

# లెజెండ్

## ఆదర్శ సంపాదకులు ఖాసా సుబ్బారావు



గాంధేయవాదానికి, నీతి నియమాలకు నిలువెత్తు దర్పణంగా, బతికిన ప్రముఖ పత్రికా సంపాదకుడు ఖాసా సుబ్బారావు. నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో యాజ్ఞవల్క్య బ్రాహ్మణ (ప్రథమశాఖ) సామాన్య మధ్యతరగతి కుటుంబంలో రామాబాయమ్మ, సుందర రామారావు దంపతులకు 1896, జనవరి 23న జన్మించారు. ఖాసా హైస్కూలు విద్య నెల్లూరులో పూర్తి చేసి మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాల నుండి ఫిలాసఫీ ప్రధాన విషయంగా డిగ్రీ పుచ్చుకున్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ మద్రాసు కాలేజీలో వీరికి గురువు. ఈయనపై డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ బోధనల ప్రభావం జీవితాంతం ఉంది. డిగ్రీ పూర్తి అయిన తరువాత న్యాయ శాస్త్రంలో పట్టా సంపాదించారు. కానీ కారణాంతరాల వల్ల న్యాయవాద వృత్తి చేపట్టలేదు.

పూర్వీకులు మహారాష్ట్ర ప్రాంతం నుండి నెల్లూరుకు వలసవచ్చారు. భార్య భవానిబాయి, తల్లి రామాబాయంమ్మ లతో కలిసి నెల్లూరు జిల్లా పల్లిపాడులో గాంధీజీ ప్రాంరంభించిన పినాకినీ సత్యాగ్రహ ఆశ్రమంలో ఉన్నారు. చతుర్వేదుల వెంకటకృష్ణయ్య, దిగుమర్తి హనుమంతరావు, బుచ్చిక్రిష్ణమ్మ, కొండిపర్తి పున్నయ్య తదితర ఆశ్రమ వాసులతో కలిసి సత్యం, అహింస, బ్రహ్మచర్యం మొదలయిన 11 సూత్రాలను ఆచరిస్తూ, నిర్మాణకార్యక్రమంలో పాల్గొన్నారు.

రాజమండ్రి వెళ్లి ఉపాధ్యాయ శిక్షణ పొందాడు. నెల్లూరు జిల్లా కందుకూరు జిల్లా బోర్డు మాధ్యమిక పాఠశాల ప్రధానోపాద్యాయ పదవిలో కొంతకాలం పనిచేశాడు. ఈ ఉద్యోగం అతనికి సంతృప్తిని ఇవ్వలేదు. రాత్రి వేళల్లో స్కూలు సమీపంలో ఉన్న 50 మంది వయోజనులకు చదువు చెప్పి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాడు.

స్వాతంత్ర్యోద్యమ క్రమంలో గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమ సందర్భంలో ఖాసా సుబ్బారావు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, సత్యాగ్రహ లక్ష్యాలను ప్రజలకు వివరించడానికి అనేక చోట్ల విస్తృతంగా పర్యటించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు ఈయన 6 నెలల కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1931లో మద్రాసు చైనా బజారులో విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమంలో పాల్గొన్నప్పుడు పోలీసు లాఠీ దెబ్బలు తగిలి తీవ్ర రక్తస్రావం జరిగి మూర్ఛ పోయారు. ఈ సంఘటన బ్రిటీష్ పార్లమెంటులో ప్రకంపనలు సృష్టించింది. ఆ సంఘటనపై విచారణ జరిపిన ఏక సభ్య కమిషన్ లార్డ్ లూథియన్ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖాసా సుబ్బారావును పరామర్శించి లాఠీచార్జ్ ను తీవ్రంగా ఖండించింది. 1942–44ల మధ్య ఈయన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 20 నెలల కారాగార వాసం అనుభవించారు.

మద్రాసు ప్రెసిడెన్సీలో నివసించే ఆంధ్రులు వివక్షకు గురయ్యే వారని టంగుటూరి ప్రకాశం భావించి మద్రాసాంధ్రులకు బాసటగా స్వరాజ్య పత్రికను స్థాపించి నడిపారు.

ఉపాధ్యాయ వృత్తి తర్వాత 1921లో ఖాసా సుబ్బారావు మద్రాసుకు వెళ్ళి, ఓసారి జాతీయ భావాల ప్రచార కార్యక్రమంలో భాగంగా మద్రాసులోని స్వరాజ్య పత్రిక కార్యాలయానికి వెళ్లినప్పుడు అక్కడ ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు ఖాసా లోని దేశభక్తిని గమనించి తన బదులు స్వరాజ్య పత్రికలో సంపాదకీయం రాయడానికి సుబ్బారావును కోరారు. అది మొదలు సుబ్బారావు పత్రికా లోకంలో తన వైభవాన్ని విశేషంగా చాటు కున్నారు. భాష, భావ వ్యక్తీకరణ, స్పష్టత, నిర్భీతి లాంటి గుణాల వల్ల సుబ్బారావును పాఠక లోకం విశేషంగా అభిమానించింది. అప్పటి నుండి ఖాసాకు పత్రికా రంగంతో విడదీయరాని అనుబంధం ఏర్పడింది.అలా ఖాసా సుబ్బారావు చివరకు జర్నలిజం లోనే స్థిరపడి పోయారు. ఈ పత్రికకు ప్రకాశం పంతులు మేనేజింగ్ డైరెక్టర్‌గా, సంపాదకుడిగా వ్యవహరించాడు. కె.ఎం.ఫణిక్కర్ ఇన్‌ఛార్జ్ ఎడిటర్‌గా వ్యవహరించేవారు. ఖాసా సుబ్బారావుతో పాటు ఎస్.ఎన్.వరదాచారి, కోలవెన్ను రామకోటేశ్వర రావు, ఎం.చలపతిరావు మొదలైన వారు ఈ పత్రిక ఉప సంపాదకులుగా వ్యవహరించారు.

జాతీయ భావాలు అధికంగా ఉన్న ఖాసాను ప్రకాశం పంతులు ఏరికోరి తన పత్రిక సంపాదకునిగా నియమించు కున్నారు. రాజాజీతో పాటు పలువురు రాజకీయ ఉద్దండులు ఆయన కలంపోటుకు గురయ్యారు. అయినప్పటికీ అందరూ ఆయన్ను ఎంతో గౌవించే వారు. అభిమానించే వారు. టంగుటూరి ప్రకాశం ఈ పత్రికలో పనిచేసే కార్మికులకు వేతనాలు చెల్లించలేక పోతే ఖాసా కార్మికుల పక్షాన నిలిచారు. కార్మికులకు వేతనాలు చెల్లించాలని ప్రకాశంకు ఘాటైన లేఖలు వ్రాసేవారు. ఆర్థిక సంక్షోభం వల్ల ఈ పత్రిక మూతబడింది. 1936 వరకు స్వరాజ్యలో పనిచేసిన ఖాసా అనంతరం కోల్‌కతా నుండి వెలువడే ఇండియన్ ఫైనాన్స్, ముంబాయి నుండి వెలువడే ఫ్రీ ప్రెస్ జర్నల్‌లో పని చేశారు. ఆ తరువాత ఇండియన్ ఎక్స్‌ప్రెస్ జాయింట్ ఎడిటర్‌గా, ఎడిటర్‌గా పనిచేశారు. ఆంధ్రప్రభకు తొలి సంపాదకులు ఆయనే.

స్వతంత్ర భావాలు కలిగిన ఖాసా ఇతర పత్రికలలో ఇమడలేక స్వంతంగా పత్రికను ప్రారంభించారు. తన మిత్రుడు ఉప్పులూరి కాళిదాసు సహకారంతో 1946లో స్వతంత్ర అనే ఆంగ్ల వార పత్రికను ప్రారంభించారు. 1948లో తెలుగు స్వతంత్రను ప్రారంభించారు. ఈ రెండు వార పత్రికలను పదేళ్ల పాటు బలమైన రాజకీయ వార్తా పత్రికలుగా నడిపారు. తెలుగు స్వతంత్రలో చాలా అపురూపమైన సాహిత్యం చోటు చేసుకుంది. ఆ రచనలకు పారితోషికం ఇచ్చే సంప్రదాయం తొలినాళ్ళలో లేకున్నా అప్పటికి ఔత్సాహిక రచయిత అయిన భరాగో ఉత్తరంలో కోరడంతో సరిదిద్దుకుని ఆపైన రచనలకు పారితోషికం ఇచ్చే సంప్రదాయం ప్రారంభించారు.

నైతిక విలువలతో నీతినియ మాలతో జీవించిన ఆయన 1961 జూన్ 16న మరణించారు.

**రి రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## నవ కవిత్వం

### చరిత్రలో ఒక అక్షరమైనా కావాలి



చరిత్రలు సృష్టిస్తారు కొందరు
విశ్వ విజేతలవుతారు
మబ్బులు వస్తాయి పోతాయి
కురిసేవి మెరిసేవి కొన్నే కదా!


లిఖిస్తారు మరికొందరు
నిలిచిపోయేలా
మనం ఉన్నాము అనుకున్నపుడు
చరిత్రలో పేజీ కాకున్నా
అక్షరమైనా అవ్వాలని కోరుకోమా!

ఎండల్లో ఎండే నదులు
వానల్లో సాగే నదులు ఉంటాయి
జీవనదులు కొన్నే ఉంటాయి
ఆరకుండా పారే నదిలా
కొనసాగవద్దా?

మనుషులంటే మానవరూపాలేనా
కేవలం?
అవనిన పుట్టిన అపురూపాలు
కోట్ల జీవరాశులలో నీవొక్కటా
ఉంటాడు కోటికొక్కడు
అనిపిస్తావా?!

**జగ్గయ్య.జి**
**9849525802**

## లేఖలు




**ముఖచిత్ర కథనం బాగుంది**

ద్రేశంలోని అద్భుత నిర్మాణలపై ప్రచురించిన వ్యాసం చాలా బాగుంది. ఎన్నో ఆలయాల గురించి శిల్పకళా సౌందర్యాల గురించి విపులంగా చర్చించిన రచయిత ప్రసాద్ గారికి అభినందనలు. ఇంతటి మంచి వ్యాసాన్ని ప్రచురించిన, సంపాదకునికి, పత్రికా యాజమాన్యానికి మా కృతజ్ఞతలు ఈ తరహా మరిన్ని వ్యాసాలు ప్రచురించాలని కోరుకుంటున్నాం. ప్రచురించిన ఎడిటర్, యాజమాన్యాలకు ధన్యవాదాలు. సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఒతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుంటుంది. భాషను మర చిపోయి బావ దారిద్రంలో ఉన్న వారికి ఉపయోగ పడుతుందని నా మనవి.

**– వారాంతపు రజనీ, వరంగల్**

**–బి మధుశేఖర్, హైదరాబాద్**

**సినిమా రివ్యూలు బాగున్నాయ్**

వారం వారం విడుదలవుతున్న చిత్రాలలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుణుల పనితీరును అర్ధవంతంగా వివరి స్తున్న విశ్లేషకులకు ధన్యావాదా లు. ప్రధానంగా ధియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.


**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**

**కథలు బాగున్నాయి**

వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరందిస్తున్న ప్రోత్సాహం బాగుం ది. . రచిత కథనా న్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచ నలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు

**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**

## చెరగని ముద్ర వేసుకో





కాలపు నయనాలు మన జీవన
కనుల నియమాలను కన్నుగప్పి
తన ప్రవాహ ప్రాభవంను
సమస్త జగత్తు పై
ప్రత్యక్షంగానో..
పరోక్షంగానో..
పరిశీలిస్తూనే వుంటుంది..!
పక్షి లాగా మారి ఈ అనంత
వినీలాకాశంలో సంచరిస్తూనే
వుంటుంది..!

విధి రూపమై..
విధాత తాపమై..
గడియారం గంటలు
మారుతూనే వుంటుంది..!
జనన, మరణాల మధ్య
నీ జీవితంలో
కాలంతో కాలక్షేపం కాదు..
కదనరంగం నేర్చుకో..!
నీ చేతలను జ్ఞాపకాలు గా..
కాలంపై చెరగని ముద్ర వేసుకో..!!


**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**9394749536**



# సూర్య బుడత



బాలల కథ

## నామాలసామి - రామసామి

కాంతయ్య హాల్లోకి రాగానే పిల్లలంతా లేచి నిలబడి..
"నమస్కారం తాతయ్యా.." అంటూ రెండు చేతులు జోడించి అభివాదం చేసారు. కాంతయ్య పిల్లలను ఆశీర్వదిస్తూ.. 'కూర్చోండి' అన్నట్టు తలాడించాడు. తనూ పిల్లల ముందు కూర్చొంటూ దినచర్యలో భాగంగా..
"ఈరోజు వార్తా విశేషాలు చెప్పేది ఎవరు?" అంటూ ప్రశ్నించాడు.
"నేనే తాతయ్యా .. "అంటూ వినయంగా నిలబడి చేతులు కట్టుకున్నాడు ఆశ్రిత్. "తాతయ్యా.. 'ఈనాడు' వార్తా పత్రికలో కోతుల వార్త చదివి ఆశ్చర్య పోయాను" అంటూ తాను చదివిన విషయం వివరించాడు.
"తాతయ్యా.. అలా కోతులు ఇళ్లలోకి రావడమేమిటి ? అడవిలో కదా! అవి ఉండాల్సింది" అంటూ ప్రశ్నించాడు ప్రశాంత్. ఆశ్రిత్, ప్రశాంత్ లను కూర్చోండి అన్నట్టు చేత్తో సంజ్ఞ చేస్తూ.. కాంతయ్య ప్రశాంతంగా పెదవులపై చిరునవ్వులు పూయిస్తుంటే.. పిల్లలకు అర్థమై పోయింది. నిత్యం పిల్లలు వార్తా విశేషాలు చెప్పడం.. అందులో నుండి కథలు సృష్టించడం తాతయ్యకు వెన్నతో పెట్టిన విద్య. ఆరోజుకు కథా వస్తువు దొరికింది.. ఇక తాతయ్య కథ చెబుతాడని గ్రహించి పిల్లల్లో నిశ్శబ్ధత నెలకొంది. కాంతయ్య కథా ప్రస్తావన చెప్పడం మొదలు పెట్టాడు.
"పిల్లలూ.. మీ అనుమానం నిజమే. మానవులు ఊళ్లలో.. జంతువులు అడవుల్లో నివసించడం సాధారణ విషయం. కాని నేడు మానవులు తమ అవసరాల కోసం అడవులను నామరూపాలు లేకుండా నాశనం చేస్తున్నారు. అప్పుడు జంతువులకు నిలువ నీడ లేక, ఆహారమూ దొరక్క ఊళ్లలోకి ప్రవేశిస్తున్నాయి. ఇళ్లలోకి చొరబడి తినుబండారములను ఎత్తుకు పోతున్నాయి. ఇది ముమ్మాటికీ మన తప్పిదమే. మన ఆశ్రిత్ చెప్పినట్టు కోతుల సంఖ్య దిన, దినాభి వృద్ధి జరుగుతోంది. ఒకప్పుడు భక్తులు పంచే ప్రసాదం కోసం కోతులు యాదగిరి గుట్ట మీద మాత్రమే సంచరించేవి. కాని ఆ పదార్థాలు సరిపోక నేడు యాదాద్రి జిల్లా మొత్తం వ్యాపించాయి. నేటి లెక్కల ప్రకారం జిల్లాలో దాదాపు ఐదు లక్షలు, గుట్ట మీద రెండు లక్షల కోతులు ఉన్నాయి. కొన్ని కోతులు మన పనులకు ఆటంకం కలిగిస్తుంటే మరి కొన్ని మేలు కూడా చేస్తున్నాయి.
"ఎలాగా తాతయ్యా..!" అంటూ ఆశ్చర్యంగా అడిగాడు ఆనంద్.
"అక్కడికే వస్తున్నా.. ఆ కథనే ఈరోజు చెబుతాను" అనగానే పిల్లలంతా చెవులు నిక్కించారు.
"యాదగిరి గుట్ట మీద నామాలసామి అనే ఒక అనుభవశాలి అయిన వానరము ఉండేది. దాని నుదుట నామాలు ఉండ డం.. అంతా దానిని నామాలసామి అని పిలిచే వారు. అది తన తోటి వానర మిత్రులకు 'కోతి చేష్టలు' అని మన మీది ముద్రను రూపుమాపుకోవాలని చెప్పేది. గుట్ట మీదకు వచ్చే భక్తులు ప్రసాదాలు పంచితేనే తీసుకోవాలి గాని భయపెట్టి లాక్కో వద్దు అని హితవులు చెప్పేది. ఒకవేళ అలా మనం లాక్కుంటే దేవుడు సహించడు. ఏదో రకంగా మనకు బాధ కలిగిస్తాడు. దాని నివారణ కోసం మళ్ళీ మనం ఒక మంచి చేస్తే బాధల నుండి విముక్తి లభిస్తుంది. అని పాఠాలు చెప్పేది.
రామసామి అనే ఒక పిల్లకోతి నామాసామి మాటలను పెడచెవిన పెట్టేది. భక్తుల మీద దాని ఆగడాలు మితిమీరి పోయాయి. ఒకరోజు రామసామి ఒక పిల్లవాని చేతిలో నుండి మిఠాయి పొట్లం లాక్కొని చెట్టు మీదకు పరుగెత్తింది. మిఠాయి తింటూ ఉండగా ఒక లడ్డు జారి కింద పడింది. ఆతృతగా కిందకు దూకేసరికి ఒక కాలుకు ముళ్ళు లోతుగా గుచ్చుకుంది. విపరీతమైన నొప్పితో.. కాలు నేల మీద పెట్టలేక పోతోంది.

గెంతుకుంటూ, గెంతుకుంటూ.. యాదాద్రిస్వామి వారికి తలనీలాలు అర్పించే చోటుకు వెళ్ళింది. అక్కడ మల్లయ్య అనే ఒక క్షౌరకుని వద్దకు వెళ్ళి తన కాలి లోని ముల్లును తీయుమని బతిమాలుతూ.. కన్నీరు పెట్టుకుంది. మల్లయ్య మనసు కరుగ లేదు సరికదా..! 'పని లేని మంగలి పిల్లి తల కొరిగినట్టు!' అనే సామెత వల్లిస్తూ.. "నాకేం పని లేదనుకున్నావా?" అని కత్తితో.. బెదిరించాడు.

అప్పుడు రామసామి రామనామము స్మరిస్తూ.. యాదాద్రి ఊళ్లోకి దారి తీసింది.


ఊళ్లోకి అప్పుడప్పుడు కోతులు రావడం సహజమేగానీ రామసామి కుంటుతుండడం చూస్తూ.. పిల్లలు ఆటపట్టించసాగారు. పిల్లల కన్ను గప్పి, అతి కష్టం మీద ఎగిరి ఒక ఇంటి పిట్ట గోడమీద కూర్చుని సేద తీర్చుకోసాగింది.

ఇంతలో ఆ ఇంటి పెరడు గుమ్మం ముందు కూర్చున్న ఒక చంటి పిల్లవాడు అంబాడుతూ వచ్చి నీటి సంపులో పడిపోయాడు. ఆ శబ్దానికి ఇంటి ఇల్లాలు వీరమ్మ పరుగెత్తుకుంటూ వచ్చి సంపులో మునిగిన తన కొడుకును చూస్తూ.. గుండెలు బాదుకో సాగింది. ఆమె వెనుకాలే వచ్చిన వీరమ్మ కూతురు తన తమ్ముడు సంపులో పడ్డాడని గ్రహించి తన తండ్రి వద్దకు పరుగు తీసింది.

రామసామి ఆ దృశ్యం చూసి గభాల్న సంపులో దూకింది. పిల్ల వాడిని తన మెడలపై ఎక్కించుకుని వీరమ్మకు అందించింది. వీరమ్మ పిల్లవాడిని తీసుకుని రామసామి బయటకు రావడానికి సహకరించింది. రామసామి నెమ్మదిగా గెంతుతూ వెళ్ళి ఎండపొడకు కూర్చుంది తల, ఒళ్ళు విదిల్చుకుంటూంది.
ఇంతలో మల్లయ్య, అతని కూతురు గాబరాగా పరుగెత్తుకుంటూ వచ్చారు. పిల్ల వాడు వీరమ్మ ఒడిలో క్షేమంగా ఉండే సరికి ఊపిరి పీల్చుకున్నాడు. రామాసామి చేసిన సాహసం వివరించింది వీరమ్మ.
మల్లయ్యను చూడగానే రామసామి ముఖం చిన్నబుచ్చుకుని గెంతుతూ.. వెళ్ళసాగింది. మల్లయ్య రామసామిని గుర్తించాడు. తాను చేసిన పనికి సిగ్గు పడ్డాడు. వినమ్రంగా రెండు చేతులూ జోడించి రామసామిని ఎత్తుకున్నాడు. తన తలకు చుట్టుకున్న కండువా తీసి ఒళ్లంతా తుడిచాడు. కాలుకు దిగిన ముల్లు తీశాడు. కొద్దిగా రక్తం రావడం గమనించిన వీరమ్మ.. పసుపు తెచ్చి రామసామి కాలుకు అద్దింది. చీర కొంగు అంచు చీల్చి పట్టీ కట్టింది.
రామసామి కృతజ్ఞతా పూర్వకంగా దండం పెట్టింది. నామాలసామి మాటలు జీవితానికి బంగారు బాటలు. ఇక ముందు జవదాటవద్దు. అని రామ జ్ఞానోదయమయ్యింది" అని కథ ముగించాడు కాంతయ్య, పిల్లలంతా లేచి నిలబడి చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తపర్చారు.
"తాతయ్యా.. మేము కూడా వీలైతే ఒకరికి సాయం చేస్తాం కాని హాని మాత్రము చేయము" అంటూ ప్రతిజ్ఞ చేశారు.

**చెన్నూరి సుదర్శన్**
**: 9440 558748**









# రోజూ వెల్లులి తింటే.. ఆ రెండు వ్యాధులకు చెక్

వెల్లుల్లిలో అద్భుత గుణాలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా అల్లిసిన్ అనే పోషకం వెల్లుల్లిలో ఉంటుంది. ఇందులో పవర్ ఫుల్ యాంటీ మైక్రోబయల్, శరీరంపై బ్యాక్టీరియా, వైరస్ లకు వ్యతిరేకంగా పోరాడే సామర్థ్యం కలిగి ఉంటుంది. అంతేకాదు ఇమ్యూనిటీని కూడా పెంచుతుంది. పలు అనారోగ్య సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. అందుకు ప్రతిరోజూ రెండు వెల్లుల్లి తినాలని నిపుణులు చెబుతున్నారు. రక్తంలో షుగర్ లెవల్స్ తోపాటు కొలెస్ట్రాల్ ను కూడా అదుపులో ఉంచేందుకు ప్రతిరోజూ రెండు వెల్లుల్లి రెబ్బలని తినాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈ సాంప్రదాయ ఔషధం షుగర్, గుండె సమస్యలను తగ్గించే శోథనిరోధక లక్షణాలను కలిగి ఉంది. రోజూ రెండు వెల్లుల్లి రెబ్బలను తినడం వల్ల కొలెస్ట్రాల్ తోపాటు బ్లడ్ షుగర్ ను కంట్రోల్లో ఉంచుతుందని 29 అధ్యయనాల్లో తేలింది.

షుగర్ ఉన్నవారికి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అందుకే వారిని ఆహారంలో వెల్లుల్లిని చేర్చుకోమని వైద్యులు సూచిస్తుంటారు. వెల్లుల్లిని ఉదయం బ్రేక్ ఫాస్టులో చేర్చుకున్నట్లయితే బ్లడ్ లో గ్లూకోజ్ స్థాయినే కాకుండా కొలెస్ట్రాల్ లెవల్స్ ను కూడా తగ్గించిందని తాజాగా అధ్యయనంలో తేలింది. వెల్లులి గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్యయనం తేల్చి చెప్పింది.

**అధ్యయనం ఏం చెబుతోంది?**

1,500 కంటే ఎక్కువ మంది పాల్గొనేవారితో 29 అధ్యయనాల ఫలితాలను వెల్లడించింది. వెల్లుల్లి స్థాయిలలో కొంత తగ్గుదలకు (మూడు నెలల సగటు రక్త గణన) తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ లేదా చెడు కొలెస్ట్రాల్‌లో స్వల్ప తగ్గింపునకు దారితీస్తుందని ఈ అధ్యయనం నిరూపించింది.



**మధుమేహ వ్యాధిగ్రస్తులపై వెల్లుల్లి ప్రభావం ఎలా ఉంటుంది?**

వెల్లుల్లి, మధుమేహం మధ్య సంబంధాన్ని 9 అధ్యయనాలు విశ్లేషించాయి. ఈ అధ్యయనాల విశ్లేషణ ఫలితాల్లో రోజుకు 1.5గ్రాములు లేదా రెండు రెబ్బల వెల్లుల్లి తీసుకున్న గ్రూపులో రెండు వారాల్లో బ్లడ్ లో గ్లూకోజ్ గణనీయంగా తగ్గింది. 12వ వారం నాటికి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు గణనీయంగా పడిపోయాయి. వెల్లుల్లిలోని అల్లిసిన్ కణాలు గ్లూకోజ్‌ను మరింత ప్రభావవంతంగా గ్రహించడంలో సహాయపడటం ద్వారా ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరిచిందని అధ్యయనం పేర్కొంది.

**వెల్లుల్లి కొలెస్ట్రాల్‌ను ఎలా తగ్గిస్తుంది?**

కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగుపరచడంలో వెల్లుల్లి ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఎందుకంటే వెల్లుల్లి దాని క్రియాశీల సమ్మేళనాలలో, ముఖ్యంగా ఆర్గానోసల్ఫర్ సమ్మేళనాలతో నిండి ఉంది. ఇవి జంతు, మానవ అధ్యయనాలలో కొలెస్ట్రాల్ సంశ్లేషణ, మొత్తం కొలెస్ట్రాల్, %ాణూ% కొలెస్ట్రాల్ తక్కువ ప్లాస్మా సాంద్రతలను నిరోధిస్తాయి. అదనంగా, వెల్లుల్లి రక్తం గడ్డకట్టడాన్ని వేగవంతం చేయడంతోపాటు రక్తపోటును తగ్గిస్తుంది. ఈ రెండూ కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది అధిక సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ (%ఎణూ%) లేదా మంచి కొలెస్ట్రాల్‌ను కూడా పెంచుతుంది.

**ఆహారంలో వెల్లుల్లిని చేర్చుకోవడం:**

మీరు వెల్లుల్లిని పచ్చిగానే తినవచ్చు. లేదంటే మసాలా దినుసుల్లోనూ కలుపుకోవచ్చు. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుందని నిరూపించింది. అంతేకాదు వెల్లుల్లి సప్లిమెంట్లను కూడా ఉపయోగించవచ్చు. వెల్లుల్లి-ఇన్ఫ్యూజ్డ్ ఆయిల్స్, వెల్లుల్లి-కాల్చిన కూరగాయలు లేదా వెల్లుల్లి ఆధారిత సాస్‌లు వంటి ఆహారాలను మీ భోజనంలో చేర్చుకోవచ్చు. భారతీయుల వంటకాల్లో వెల్లుల్లి ప్రముఖ-పాత్ర పోషిస్తుంది. కాబట్టి మీరు వంటకాలు చేసేటప్పుడు తాజా వెల్లుల్లిని వాడుకోవడం మంచిది.

**వెల్లుల్లి సప్లిమెంట్లు తీసుకోవాలా?**

సప్లిమెంట్‌లు సక్రియ సమ్మేళనాల ప్రామాణిక, సాంద్రీకృత మోతాదును అందిస్తాయి. వెల్లుల్లి-రిచ్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల యాక్టివ్ కాంపౌండ్స్ మరింత సహజంగా అందుతాయి. కానీ మీరు వెల్లుల్లి ఘాటైన రుచి, వాసన మీకు నచ్చకపోయినట్లయితే.. మీరు సప్లిమెంట్లను వాడుకోవచ్చు.

# టీ లేదా కాఫీ రెండింటిలో ఆరోగ్యానికి ఏది మంచిది..?

టీ, కాఫీలు మన జీవితాల్లో ఎంతగా ఇమిడిపోయాయో తెలిసిందే.. పేదవాడి నుండి పెద్ద కోటీశ్వరుడు వరకు అందరూ అతిథిదేవోభవ అంటూ ఆఫర్ ఇచ్చేది టీ, కాఫీనే. కాఫీ అయిన టీ అయిన వాటిలో ఉండే పదార్థాలు మన మెదడులో పలు రసాయనిక మార్పులకు కారణమవుతాయి. దీంతో ఉత్సాహం, చురుకుదనం వస్తాయి. దీనికి తోడు వీటిలో ఉండే కాలరీలు వల్ల శరీరానికి శక్తి కూడా అందుతుంది. అందుకే పని అలసటతో ఉన్నవారు వీటిని తీసుకుంటూ ఉంటారు.

ఇక చాలు విశ్రాంతి తీసుకో అని మన మెదడుకు సూచించే న్యూరో ట్రాన్స్ మీటర్ అడినోసిస్ ను కొద్ది సమయం పాటు కాఫీ, టీలో ఉండే కెఫైన్ బ్లాక్ చేస్తుంది. దాంతో అప్పటి వరకు నిద్రమత్తుతో తూగినవారు టీ, కాఫీ తీసుకున్న తర్వాత మత్తు దిగి కాస్తంత ఉత్సాహంగా కనిపిస్తారు. ఇంకా ఇందులో ఉండే కెఫిన్ మన శరీరానికి ఆరోగ్యరీత్యా మంచిది. పైగా సామాన్యుడికి కూడా అందుబాటులో ఉండే ఆరోగ్యకరమైన పానీయం.

కాఫీ రుచికరమైన పానీయం.. కానీ ప్రొద్దుటే కాఫీ త్రాగడం వల్ల మనకి హుషారు వచ్చి నిత్యకృత్యాలు ప్రారంభిస్తాం కాని పరగడుపునే కాఫీ తాగడం మంచిది కాదు. ఎందుకంటే నిద్ర లేవగానే కార్టిస్టాల్ అనే హార్మోన్ మనలో చాలా ఎక్కువగా విడుదలవుతుంది. అలాంటి సమయంలో కాఫీ తాగడం మంచిది కాదు. అయితే ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్యలో కాఫీ తాగడం మంచిదని సూచిస్తున్నారు.

కాఫీ, టీ ఈ రెండు పానీయాల్లో "టీ" తాగడం కొంత వరకు మంచిదని చెప్పాలి. ఎందుకంటే "టీ" లో ఉండే థైనిన్ అనే అమ్మోనియా యాసిడ్ ఉండటం కారణంగా అది చక్కటి ఉపశమనం ఇస్తుంది. అయితే చక్కెర, పాలశాతాన్ని తగ్గిస్తేనే మంచిదని గుర్తుపెట్టుకోండి. ప్రతి ఒక్కరికి ఉండే వ్యక్తిగతమైన ఇష్టాల కారణంగా మీరు తప్పనిసరిగా కాఫీనే తాగాలనుకుంటే దానిని రోజుకి రెండు మూడు చిన్న కప్పువరకు మాత్రమే పరిమితం చేయండి.



చాలా మంది డిన్నర్ చేసిన వెంటనే టీ, కాఫీ తాగుతారు. నైట్ షిఫ్ట్ చేసే వారైతే అలా తాగేవారు ఎక్కువగానే ఉంటారు. నిజానికి అలా డిన్నర్ అయిన వెంటనే టీ, కాఫీ వంటివి తాగితే జీర్ణక్రియకు ఆటంకం ఏర్పడుతుంది. గ్యాస్, ఎసిడిటి సమస్యలు వస్తాయి. తిన్న ఆహారంలో ఉండే పోషకాలు శరీరానికి అందవు. ప్రధానంగా ఐరన్ ను శరీరం ఏమాత్రం గ్రహించలేదు గనుక తిన్న వెంటనే కాఫీ, టీ తాగరాదు.

కాఫీ టైప్ 2 డయాబెటిస్ ను నివారిస్తుందని కొన్ని పరిశోధనలు వెల్లడించాయి. ఎలా అంటే కాఫీ ప్రొటీన్ లను పెంచుతుందని టెస్టోస్టిరాన్, ఈస్ట్రోజన్ లను శరీరమంతటికి అందిస్తాయని దాంతో టైప్ 2 మధుమేహ నివారణ సాధ్యమవుతుందని వివరించాయి. కాని ఈ తరహా పరిశోధనలు ఇంకా అంగీకార స్థాయికి రాలేదు. కాఫీ, టీ రెండింటిని వేరు చేసి చూడలేమని అమెరికన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ఎమ్ డీ మిల్లెట్ అన్నారు. 6,800 మంది గుండె జబ్బులతో ఉన్న వారి అభిప్రాయం తీసుకోగా అందులో 79 శాతం మంది కాఫీ తాగే వారే ఉన్నారని వీరు గుర్తించారు.

## వెరైటీ వంటలు

### టేస్టీ టేస్టీ పునుగులు




**కావలసిన పదార్థాలు:** 1.అట్ల పిండి-ఒక కప్పు, 2.గోధుమపిండి- అర కప్పు, 3.నానబెట్టిన అటుకులు-రెండు స్పూన్లు, 4.బొంబాయి రవ్వ-రెండు స్పూన్లు, 5.ఉల్లి తరుగు-ఒక కప్పు, 6.క్యారెట్ తురుము-అరకప్పు, 7.అల్లం పచ్చిమిర్చి పేస్టు-రెండున్నర స్పూన్లు, 8.ర్వేపాకు కొత్తిమీర తరుగు-రెండు స్పూన్లు, 9.నువ్వులు-ఒక స్పూను, 10.ఉప్పు-తగినంత, 11.పసుపు (మంచి కలర్ కోసం)-పావు స్పూను, 12.నూనె-తగినంత, 13.నీళ్లు-అర గ్లాసు, 14.నువ్వులు-ఒక స్పూను.

**తయారు చేయు విధానం:-** ముందుగా వెడల్పు బౌల్ తీసుకొని దానిలో అట్ల పిండి, గోధుమపిండి, అటుకులు, బొంబాయి రవ్వ వేసి బాగా కలపాలి. ఇప్పుడు దీనిలోనే ఉల్లి, క్యారెట్ తరుగులు, అల్లం- పచ్చిమిర్చి పేస్టు, కరివేపాకు- కొత్తిమీర తరుగు, నువ్వులు, జీలకర్ర, ఉప్పు, పసుపు వేసి బాగా కలపాలి. పిండి మరీ గట్టిగా ఉంటే కొద్దిగా నీళ్లు పోసి బాగా కలిపి ఒక అరగంట నాన్ననివ్వాలి. ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి తగినంత నూనె పోసి కాగాక ముందుగా రెడీ చేసి పెట్టుకున్న పిండిని మనకి కావాల్సిన సైజులో పునుగుల్లాగా వేసుకోవాలి. స్టవ్ ని మీడియం సైజు మంటలో పెట్టాలి. ఈ పునుగులు రెండు వైపులా గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చేలా కాలాక తీసి ముందుగా పేపర్ నాప్కిన్ పరిచిన ప్లేట్లో పెట్టుకోవాలి. ఇలా పిండి మొత్తాన్ని వేసుకోవాలి. ఆ తర్వాత సర్వింగ్ ప్లేట్లో పెట్టుకుని కారప్పొడితో సర్వ్ చేసుకోవాలి. ఈ టేస్టీ టేస్టీ పునుగులు మంచి కలర్ ఫుల్ గా ఉండి ఆ రుచి అదరహో.

## వెరైటీ లడ్డు



కావలసి నపదార్థాలు:-1.రాగిపిండి -అర కప్పు, 2.జొన్న పిండి-పావుకప్పు, 3.సజ్జ పిండి-పావు కప్పు, 4.నువ్వులుంఅవిసె గింజల పొడి- పావు కప్పు, 5.జీడిపప్పు పొడి- పావు కప్పు, 6.ఏలకుల పొడి-అర స్పూను, 7.పటిక బెల్లం పొడి- అరకప్పు, 8.పంచదార పొడి- అరకప్పు, 9.వేగించిన వేరుశనగపప్పు బద్దలు-పావు కప్పు, 10.వేగించిన ఎండుద్రాక్ష- పావు కప్పు, 11.నెయ్యి-రెండు స్పూన్లు, 12.కాచిన గోరువెచ్చని పాలు-పావు కప్పు, 13.వేగించిన కొబ్బరి తురుము- అర కప్పు.

తయారు చేయు విధానం:- ముందుగా రాగులు, జొన్నలు, సజ్జలు, నువ్వులు, అవిసె గింజలు, జీడీంబాదంపప్పు ముక్కల్ని విడివిడిగా వేగించి మిక్సీ పట్టుకోవాలి. ఇప్పుడు వెడల్పు బౌల్ తీసుకొని దానిలో రాగి, జొన్న, సజ్జ పిండ్లు, నువ్వులుంఅవిసె గింజల పొడి, జీడింబాదం పప్పుల పొడి, ఏలకుల పొడి, ద్రాక్ష, నెయ్యి, వేరుశెనగ బద్దలు, వేగించిన కొబ్బరి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమం బాల్స్ చుట్టడానికి రాకపోతే కొంచెంగా పాలు పోసి బాగా కలిపి మనకి కావలసిన సైజులో బాల్స్ లాగా చేసుకుని ప్లేట్లో పెట్టుకోవాలి. ఇవి గట్టి పడ్డాక గాలి చొరబడని డబ్బాలో పెట్టుకొని మనకి కావలసినప్పుడు సర్వ్ చేసుకోవాలి. ఈ వెరైటీ లడ్డూలు రుచి చాలా అద్భుతంగా ఉండి ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

## మామిడికాయ తురుము ఆవకాయ



కావలసిన పదార్థాలు:- 1.మామిడికాయ తురుము-రెండు కేజీల క్వాంటిటీ, 2.ఉప్పు-పావు కేజీ, 3.కారం-పావు కేజీ, 4.ఆవపిండి-వంద గ్రాములు 5.మెంతులు-ఒక స్పూను, 6.నువ్వుల పొడి-50 గ్రాములు, 7.తాలింపు గింజలు-మినపప్పు- రెండు స్పూన్లు, శనగపప్పు-రెండు స్పూన్లు, జీరా-రెండు స్పూన్లు, ఆవాలు-ఒక స్పూను, 8.ఎండుమిర్చి-నాలుగు, 9.ఇంగువ-అర స్పూను, 10.నూనె 250 గ్రాములు, 11.పసుపు-ఒక స్పూను, 12.శనగలు-కొంచెంగా.

తయారు చేయు విధానం:- మామిడికాయ తురుమును బేసిన్ లోకి తీసుకోవాలి. దీనిలో ఉప్పు, కారం, శనగలు, ఆవపిండి, నువ్వుల పొడి, పసుపు వేసి బాగా కలపాలి. ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి తగినంత నూనె వేసి తాలింపు గింజలు, ఎండుమిర్చి వేసి బాగా తిప్పాలి. ఇవి దోరగా వేగాక తగినంత ఇంగువ వేసి దించి పక్కన పెట్టుకోవాలి. కొద్దిగా వేడి తగ్గాక తాలింపు గింజల్ని మామిడికాయ తురుము మిశ్రమంలో వెయ్యాలి. ఇంకా మెంతులు, పసుపు వేసి బాగా కలపాలి. మూత పెట్టి రెండు రోజులు కదలకుండా ఉంచాలి. మూడవ రోజు తిరగ కలిపి దీనిని గాజు సీసాలో కానీ, జాడీలో కానీ నిల్వ చేసుకోవాలి. ఈ మామిడికాయ తురుము ఆవకాయ పచ్చడిని వేడి వేడి అన్నంలో నెయ్యి జోడించి కలుపుకుని తిన్న లేదా టిఫిన్స్ లోకి పెరుగుతో కలిపి నంచుకుని తిన్నా కూడా ఆ రుచి అద్భుతం, అమోఘం.

## చుక్కకూర నిల్వ పచ్చడి

కావలసిన పదార్థాలు:- 1.చుక్కకూర-అర కేజీ క్వాంటిటీ, 2.ఉప్పు-వంద గ్రాములు, 3.కారం- వంద గ్రాములు, 4.ఆవాలు, మెంతులు, నువ్వులు మిక్స్ చేసిన పొడి-పావు కప్పు, 5.తాలింపు గింజలు-మినపప్పు-ఒక స్పూను, జీరా-ఒకటిన్నర స్పూను, ఆవాలు- ఒక స్పూను, శనగపప్పు రెండు స్పూన్లు, 6.ఎండుమిర్చి-ఐదు, 7.ఇంగువ-అర స్పూను, 8.నూనె- 150 గ్రాములు 9.పసుపు- ఒకటిన్నర స్పూన్లు, 10.బెల్లం తురుము-అర స్పూను.

తయారు చేయు విధానం:- చుక్కకూర ని కాడలతో సహా శుభ్రంగా కడిగి బాగా ఆరిన తర్వాత సన్నగా కట్ చేసి పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి చుక్క కూర వేసి కొద్దిగా నూనె వేసి పచ్చిదనం పోయే వరకు వేగించి తీసి ఒక బేసిల్ లోకి తీసుకోవాలి. చుక్కకూర ఒక్కసారిగా బాండీలో పట్టకపోతే రెండు, మూడు సార్లుగా వేగించుకోవాలి. మరల స్టవ్ మీద బాండీ పెట్టి తగినంత నూనె వేసి తాలింపు గింజలు వేసి దోరగా వేగించాలి. ఇవి వేగాక దీనిలో ఇంగువ పసుపు వేసి కలిపి దించి పక్కన పెట్టుకోవాలి. వేగించిన చుక్కకూరని మిక్సీ జార్ లో వేసి మిక్సీ పట్టాలి. ఇలా రెండు, మూడు సార్లుగా మిక్సీ పట్టాలి. చివరి వాయలో చుక్కకూర, ఉప్పు, కారంతో పాటు, మెంతులుంఆవాలుం నువ్వులు మిక్స్ చేసిన పొడి కూడా వేసి మెత్తగా మిక్సీ పట్టాలి. ఈ మిశ్రమం మొత్తాన్ని వెడల్పు బౌల్లోకి తీసుకోవాలి. ఇప్పుడు చుక్కకూర మిశ్రమంలో ముందుగా రెడీ చేసి పెట్టుకున్న తాలింపు వేసి బాగా కలిపి కదలకుండా పక్కన పెట్టుకోవాలి. మూడవ రోజు తిరగ కలిపి జాడీలో నిల్వ చేసుకోవాలి. ఈ చుక్కకూర నిల్వ పచ్చడి వేడి వేడి అన్నంలో నెయ్యి జోడించి తీసుకుంటే ఆ రుచి అదరహో.





పింగళి భాగ్యలక్ష్మి , కుకరి ఎక్స్పర్ట్,
గుంటూరు - 9704725609



# “ హొయసాల రాజుల నిర్మాణాలు - శిల్పకళా సౌందర్యానికి ప్రతీకలు”

**గత సంవత్సరం 2023 సెప్టెంబర్ లో “యూనెస్కో” కర్ణాటక రాష్ట్రంలోని హలిబేడులో ఉన్న హొయశాలేశ్వరాలయం, బేలూరు చెన్నకేశవాలయం, సోమనాథపురం లోని కేశవ స్వామి ఆలయాలను “ సంయుక్తంగా” ప్రపంచ వారసత్వ ప్రదేశాలు “ గా ప్రకటించిన సందర్భంగా నేను ఈ సంవత్సరం మే 30, 31, జూన్ 1వ తేదిన సందర్శించి, ఆనాటి కళానైపుణ్యానికి, శిల్పకళా సౌందర్యానికి ముగ్ధుడై మన పాఠకులతో ఆనాటి కొన్ని అంశాలు, చరిత్రను పంచుకోవడానికి ఈ వ్యాసాన్ని మీ ముందుకు తీసుకువస్తున్నాను. ముఖ్యంగా ఈ ఆలయాలు నిర్మించి సుమారు 1000 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా, అనేక మంది రాజులు దాడులు చేసినా, నేటికీ సజీవంగా హుందాగా నిలబడి, ఆనాటి కళానైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి అంటే మనం అందరం తప్పక చూడవలసినదే... సాధారణంగా ఈరోజుల్లో టూరిజం అంటే ఎంజాయ్ మెంట్ అనే దృక్పధంతో కొన్ని ప్రదేశాలకు వెళుతున్నారు తప్పా, దేశ వారసత్వ సంపదకు, కళానైపుణ్యాలకు, రాతి శిల్పాల సౌందర్యానికి ప్రతీకలు వంటి దేవాలయాలు, నిర్మాణాలు సందర్శించడానికి ఎక్కువ మంది వెళ్ళకపోవడం బాధాకరం...**



**(ఐ.ప్రసాదరావు 6305682733)**

కొందరైనా దర్శించడం జరుగుతుంది అని భావిస్తూ...నా ప్రయాణం విషయాలు తెలియపరు- స్తూ... బెంగళూరుకు 250 కి.మీ పరిధిలో “ హాసన్” జిల్లాలో ఉన్న బేలూరు, హాలిబేడు, సోమనాథ పుర, శ్రావణ బెణగల గూర్చి తెలుసుకుందాం...పాఠకులారా..పర్యాటకులారా..ట్క ఆధ్యాత్మికంగానే కాకుండా ఆనాటి కళానైపుణ్యానికి నిదర్శనంగా చూడాలని తెలుపుతూ....

**బేలూరు**

లిలిలి జైన, వైష్ణవ మతాలకు నిలయంగా కర్ణాటక రాష్ట్రంలోని హాసన్ జిల్లాలో నెలకొన్న “ బేలూరు” సుమారు 300 సంవత్సరాల పాటు కర్ణాటక, ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు “ హొయశాలల “ రాజధానిగా విరాజిల్లింది అంటే అతిశయోక్తి కాదు. దక్షిణ బెనారస్ గా, వేలాపురిగా వర్ధిల్లింది. ముఖ్యంగా శిల్పకళా సౌందర్యానికి ప్రతీకగా ఇక్కడ ఆలయాలు నిర్మించబడ్డాయి. చిన్నకేశవ దేవాలయం చక్కటి ఉదాహరణ. హొయశాల రాజులు ముందు చాళుక్యులకు సామంతులుగా ఉన్నారు. చాళుక్యులు బలహీన పడటంతో హొ-యశాలలు తమ పరాక్రమంతో సుమారు 300 సంవత్సరాలు కర్ణాటక రాష్ట్రంలోని అత్యధిక భాగాన్ని పరిపాలించారు.

**(మిగతా 8వ పేజీలో)**




( 7వ పేజీ తరువాయి)

“ సళ” ఆది పురుషుడుగా, తదుపరి వీరి వంశంలో “ విష్ణువర్ధనుడు” పేరుగాంచాడు. బేలూరులో విష్ణువర్ధనుడు విజయాలకు సూచికగా “ 1117లో చిన్న కేశవ స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈ దేవాలయం పూర్తి చేయడానికి సుమారు 103 సంవత్సరాలు పట్టింది. ఈ ఆలయంలో ప్రధాన దేవుడుగా “ విజయ నారాయణ” ప్రతిష్టించారు. ఇక దేవాలయం అడుగు భాగంలో ఏనుగులు, తదుపరి వరుసలో సింహాలు, తదుపరి వరుసలో రామాయణం మహాభారతంలోని కొన్ని ఘట్టాలు, స్త్రీల భంగిమలు, ఇలా పలు అద్భుతమైన శిల్పాలు చెక్కి, అపురూపంగా తీర్చిదిద్దారు. దాదుల్లో, కాలక్రమేణా శిథిలావస్థకు చేరుకున్న సమయంలో తదుపరి ఆ ప్రాంతాన్ని పాలించిన విజయనగర సామ్రాజ్య రాజులు, తదుపరి మైసూర్ పాలకులు పెద్ద కృష్ణరాజ వడయార్, నాల్మాడి కృష్ణరాజ వడయార్ ఈ దేవాలయానికి జీర్ణోద్ధరణ పనులు చేపట్టారు. విష్ణువర్ధనుడు కాలంలో నిర్మించబడిన ఈ దేవాలయాలకు అమర శిల్పి జక్కన్న ( జకణాచారి) దాసోజి, జావణ, చిక్క హింస మొదలైన శిల్పాలు పాత్ర కీలకం. హొయశాలలు కాలంలో సుమారు 100కు పైబడి దేవాలయం నిర్మాణం చేపట్టారు. వీరు కట్టిన నిర్మాణాల్లో వీరి చిహ్నంగా “సళ సింహాన్ని చంపుతున్న దృశ్యం” కనపడుతుంది. బంగారంతో వర్ధిల్లే ఈ ప్రాంతంలో విదేశీయులు దాడి చేసి, భారీ ఎత్తున బంగారాన్ని దోచేశారు అని” అబ్దుల్ రజాక్ “ అనే విదేశీ యాత్రికుడు రచనలను ద్వారా తెలుస్తోంది. హళిబేడులో పార్శ్వనాథ బసతి, శ్రావణ బెంగళలో జీనవాథ బసతి, సిద్ధేశ్వర ఆలయం ప్రసిద్ధి చెందాయి.



## హళీబేడు

బేలూరు అనంతరం హొయశాలలు హళీబేడు రాజధానిగా చేసుకుని 12-13 శతాబ్దాల కాలంలో పాలించారు. హళీబేడునే “ద్వార సముద్రం” అని పిలిచేవారు. మాలిక్ కాఫిర్ 1311 లో ఈ పట్టణం పై దాడి చేసి సంపద దోచుకుపోగా, 1326లో మహమ్మద్ బిన్ తుగ్లక్ తిరిగి ఈ పట్టణంపై దాడి చేసి దేవాలయాన్ని పాడుచేసి, మొత్తం సంపద దోచుకున్నాడు అని తెలుస్తోంది. ముఖ్యంగా ఇక్కడ నిర్మించిన హొయసాలేశ్వరాలయం హొయశాల రాజులు కళా నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ దేవాలయంలో రెండు గర్భగుడిల్లో రెండు శివలింగాలు ప్రతిష్ట చేయగా, వీటికి ఎదురుగా రెండు నందులు నిర్మించినారు. దేవాలయం చుట్టూ రకరకాల విగ్రహాలు, రామాయణం మహాభారతంలోని పాత్రలు చెక్కినారు. చూపులు తిప్పుకోలేని అందంగా ఆకర్షణీయంగా శిల్పాలు చెక్కి అపురూపంగా ఉన్నాయి.




హిందూ వాస్తు శిల్పి “ఫర్గూసన్ “ఈ దేవాలయం హిందూ శిల్పకళా నైపుణ్యానికి ప్రతీక అని తెలిపారు. ఈ హొయశాలలు బలహీన పడిన తర్వాత విజయనగర సామ్రాజ్య రాజులు జీర్ణోద్ధరణ పనులు చేపట్టారు.

## సోమనాథ పుర

హొయశాలలు నిర్మించిన మరో అద్భుతమైన దేవాలయం “ కేశవ స్వామి ఆలయం” బెంగళూరు కి సమీపంలో సోమనాథపుర లో ఉన్నది. ఒక్క మాటలో చెప్పాలంటే “ సూపర్” . ఇక్కడ శిల్పకళా సౌందర్యానికి ముగ్ధులై పోవలిసిందే. 1268లో సోమనాథ దండనాయక నిర్మించినాడు. కేశవ, జనార్ధన్, వేణుగోపాల స్వామి వారి విగ్రహాలు అద్భుతంగా ఉంటాయి. ముఖ్యంగా ఈ దేవాలయం పై చెక్కిన వివిధ ఆధ్యాత్మిక విషయాలు, శిల్పాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి..

## శ్రావణ బెంగళ

జైన మత పవిత్ర స్థలం..
క్రీ.శ. 981లో చాముడ రాయుడుచే 58 అడుగుల ఎత్తు, 26 అడుగుల వెడల్పు బాహుబలి/ గోమటేశ్వరమూర్తి విగ్రహం నిర్మించినారు. 142 మీటర్లు ఎత్తులో కొండమీద ఉంటుంది.



రెండు గుట్టల మధ్య శ్రావణ బెంగళ ఉంటుంది. శ్రావణ అనగా జైన ముని అని అర్ధం . బెళకళ అనగా శ్వేత సరస్సు అని అర్థం. జైన మతస్తులకు పవిత్ర స్థలంగా శ్రావణ బెంగళ వర్ధిల్లుతుంది. దేశ వ్యాప్తంగా జైనులు ప్రతీ 12 సంవత్సరాలకు ఇక్కడ జరిగే ఉత్సవాలకు వస్తారు.. చాలా అద్భుతమైన “నగ్నముని” నిర్మాణం చూపరులను ఆకట్టుకుంటుంది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచినది. ముఖ్యంగా మనలో చాలామంది పర్యాటకానికి బెంగళూరు, మైసూర్ వెళతారు. కానీ చారిత్రాత్మక ప్రదేశాలు అయిన, అపురూప కళానైపుణ్యం, శిల్పాలతో చెక్కిన దేవాలయాలు దర్శించడానికి ఆశక్తి చూపకపోవడం బాధాకరం..ఒక చారిత్రక సంఘటనలు, అప్పటి కళాకారుల నైపుణ్యాలు, శిల్పాలు దర్శించి అప్పటి కళాకారుల పనితీరు అభినందించుకుంటూ, నాటి నైపుణ్యాలు నెమరువేసుకుంటూ భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక అభివృద్ధి తెలుసుకోవాలి. ఆనాటి రాజులు ఆశక్తి గమనించాలి. నాటి కళా వైభవాన్ని కళ్లకు కట్టే విధంగా ఈనాటికీ ఉండుట అందరూ అభినందించాల్సిందే... ప్రస్తుతం ప్రపంచ వారసత్వ సంపదగా ( వరల్డ్ హెరిటేజ్ సైట్) గా యునెస్కో ప్రకటించుటచే, ఇప్పటికే విదేశాలనుంచి పర్యాటకులు వస్తున్నారు. మనలో కూడా ఆశక్తి ఉన్నవారు ముఖ్యంగా గత హొయసల సొగసైన కళాఖండాలు చూడటానికి బెంగళూరు వెళుతున్న పర్యాటకులారా... ఇకనైనా తప్పకుండా బేలూరు, హళిబేడు, సోమనాథ పుర, శ్రావణ బెంగళ ప్రాంతాలు దర్శించి, తన్మయత్వం పొందాలని ఆశిస్తూ... మూడు రోజుల్లో ఈ ప్రాంతాలు చూడవచ్చు.





దర్శకుడిగా, రచయితగా రవిబాబు ది భిన్నమైన పంథా. థ్రిల్లర్స్ తీయడంలో ఆయన స్పెషలిస్ట్. 'అనసూయ', 'అమరావతి', 'అవును', 'అవును 2'తో విజయాలు అందుకున్నారు. ఆయన తీసిన 'నచ్చావులే', 'మనసారా' చిత్రాలూ విజయాలు సాధించాయి. దర్శక రచయితగా రవిబాబు విజయాలు అందుకుని కొన్నేళ్లు అవుతోంది. కొంత విరామం తర్వాత ఆయన నుంచి వచ్చిన సినిమా 'రష్'. దీనికి ఆయన కథ అందించడంతో పాటు నిర్మించారు. ప్రధాన పాత్రలో నటించారు. డైసీ బొపన్న, కార్తీక్ ఆహుతి జంటగా నటించారు. సతీష్ పోలోజు దర్శకత్వం వహించడంతో పాటు యాక్షన్ కొరియోగ్రఫీ అందించారు.

కథ : ఆదిత్య (కార్తీక్ ఆహుతి), కార్తీక (డైసీ బొపన్న) దంపతులకు ఓ అబ్బాయి రిషి (మాస్టర్ వెంకట్ శౌర్య), ఓ అమ్మాయి రియా (బేబీ మెతుకు అనురాగ). వాళ్లది హ్యాపీ ఫ్యామిలీ. ఆఫీసుకు వెళ్లిన ఆదిత్యకు ఎవరో అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ వస్తుంది. మీ లేఅవుట్ ల్యాండ్స్ ఎవరో కబ్జా చేశారని చెప్పడంతో హడావిడిగా బయలుదేరతాడు. రోడ్డులో యాక్సిడెంట్ అవుతుంది. ఓ ఆస్పత్రిలో అతడిని జాయిన్ చేస్తారు. ఆ విషయం తెలిసి భర్త దగ్గరకు కారులో బయలుదేరుతుంది కార్తీక. హైవేలో కొందరు బైకర్స్‌తో గొడవ అవుతుంది. వాళ్లను చితక్కొట్టిన కార్తీక భర్త దగ్గరకు వెళుతుంది. అయితే, ఆ తర్వాత నర్సింగ్ (వీరన్న చౌదరి) వాళ్లను చంపేస్తాడు. రిషిని కిడ్నాప్ చేసి పోలీసుల దగ్గర ఎవిడెన్స్ రూములో ఉన్న ఒక బ్యాగ్ తీసుకుని రమ్మని చెబుతాడు.

కొడుకు కోసం పోలీస్ స్టేషనుకు వెళ్లిన కార్తీక... ఆ బ్యాగ్ తీసుకొస్తుంది. బైకర్స్ మర్డర్ కేసులో పోలీసులు తనను వెతుకుతున్నారని తెలిసి స్టేషనుకు ఎందుకు వెళ్లింది? ఎంత మంది ఎదురొచ్చినా కొట్టేంత ఫైటింగ్ స్కిల్స్ కార్తీకకు ఉండటానికి గల కారణం ఏమిటి? ఆమె గతం ఏమిటి? పిల్లాడిని కాపాడుకుని భర్త దగ్గరకు క్షేమంగా వెళ్లిందా? మధ్యలో శివ (రవిబాబు) చేసిన ఇన్వెస్టిగేషన్ ఏమిటి? ఎవిడెన్స్ రూమ్ నుంచి తెచ్చిన బ్యాగులో ఏముంది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

**విశ్లేషణ :**

రష్ చూడటం మొదలు పెట్టిన పది పదిహేను నిమిషాలకు 'ఇది రవిబాబు సినిమాయేనా?' అని సందేహం కలుగుతుంది. కథ, కథనం ఏమాత్రం బాలేదు. నిర్మాణ విలువలు మరీ నాసిరకంగా ఉన్నాయి. బాంబ్ బ్లాస్ట్, కార్ డ్రైవింగ్ సీన్స్ చూస్తుంటే... ఇంత దారుణంగా చుట్టేశారేంటి? అని ప్రతి సన్నివేశంలో, అడుగడుగునా అనిపిస్తుంది. ఈ చిత్రానికి రవిబాబు దర్శకుడు కాదు. అయితే... కథా రచయిత, నిర్మాత ఆయనే. లో బడ్జెట్ ఉన్నప్పటికీ... క్వాలిటీ ఫిల్మ్స్ అందించిన ఆయన నుంచి ఇటువంటి అవుట్ పుట్ చూడటం ఆశ్చర్యంగా అనిపించింది. సామాన్య గృహిణికి అసాధారణ పరిస్థితులు ఎదురైతే? రవిబాబు కథలో ఎగ్జైట్ చేసే పాయింట్ ఉంది. ఆ మహిళలకు బాషా లాంటి బ్యాగ్రౌండ్ చూపించారు. అందువల్ల, ఆ ఫైట్స్ ఎలా చేసింది? అనే సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. కానీ, ఓ పాయింట్ మాత్రం పట్టించుకోలేదు... సీన్స్, స్క్రీన్ ప్లే ఎంత ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేసేలా ఉన్నాయా? లేదా? అని!

డైసీ బొపన్న గెటప్ తెలుగు ఆడియన్స్ కనెక్ట్ అయ్యేలా లేదు. ఆ హెయిర్ స్టైల్ ఆమెకు సెట్ కాలేదు. యాక్టింగ్ కూడా అంతంత మాత్రమే. రవిబాబు మినహా మిగతా నటీనటుల ఎంపికలో కూడా బడ్జెట్ ప్రాబ్లమ్స్ చాలా కొట్టొచ్చినట్టు కనిపించాయి. ఒకట్రెండు రేసింగ్, ఛేజింగ్ సీక్వెన్సులు తప్ప ఆకట్టుకునే అంశాలు ఈ సినిమాలో లేవు. బేసిగ్గా మెయిన్ లీడ్ ఎమోషన్ కనెక్ట్ అయితే సినిమాకు ఆడియన్ కనెక్ట్ అవుతాడు. డైసీ పాత్రతో గానీ, ఆవిడ ఫ్యామిలీ బాండింగ్ సన్నివేశాలతో గానీ కనెక్ట్ కావడం కష్టం. అందుకని, సినిమాలో ట్విస్టులు రివీల్ అయినా సరే పెద్దగా థ్రిల్ ఉండదు. ముందుగా చెప్పినట్టు ప్రొడక్షన్ వేల్యూస్, డైరెక్షన్ %ం% టెక్నికల్ వేల్యూస్ సోసోగా ఉన్నాయి.

రవిబాబు నటన గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. తన పాత్ర వరకు న్యాయం చేశారు. రచయితగా, దర్శకుడిగా తాను చేసే సినిమాల్లో తన క్యారెక్టర్లను ప్రత్యేకంగా తీర్చి దిద్దడం ఆయనకు అలవాటు. ఈ సినిమాలో కూడా రవిబాబు పాత్రకు చివరలో ఓ ట్విస్టు ఉంది. కానీ, అప్పటి వరకు సినిమాను ఓపిగ్గా చూడటం కష్టమే. బ్యాడ్ డైరెక్షన్ %ం% ప్రొడక్షన్ వేల్యూస్ కారణంగా మంచి స్టోరీ పాయింట్ వేస్ట్ అయ్యింది.

రష్... అంత హడావిడిగా చూడాల్సిన సినిమా కాదు! ఆ మాటకు వస్తే... మంచి సినిమాటిక్ ఫీల్ ఇస్తుందని చూసే సినిమా కూడా కాదు! రష్ చూడాలంటే ఓపిక ఉండాలి. వీకెండ్ వేరే ఆప్షన్ ఏదీ లేకపోతే... తప్పనిసరి పరిస్థితుల్లో చూడాల్సి వస్తే... స్ట్రీమింగ్ బటన్ వైపు చూడండి. లేదంటే హ్యాపీగా అవాయిడ్ చేయండి.

---

సినిమా చూస్తున్నప్పుడు తెరపై తాను నటించడం లేదని, జీవిస్తున్నానని చెప్పే అతికొద్ది మంది హీరోల్లో విజయ్ సేతుపతి ఒకరు. అంతలా ఉంటుంది ఆయన నటన. ప్రేక్షకులు సైతం ఆ పాత్రతో ప్రయాణం చేసేలా... ప్రాణం పోస్తారు. తెరపైకి విజయ్ సేతుపతి వస్తే చూపు తిప్పుకోవడం కష్టం. అటువంటి విజయ్ సేతుపతి 50వ సినిమా అంటే? ఫ్యాన్స్, ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉంటాయి. 'మహారాజ' ప్రచార చిత్రాలు ఆ అంచనాలను మరింత పెంచాయి. కోలీవుడ్‌లో ప్రీమియర్ షోలు పడ్డాయి. బ్లాక్ బస్టర్ రిపోర్ట్స్ వచ్చాయి. మరి, సినిమా ఎలా ఉంది? రివ్యూలో చూద్దాం.



**కథ :** మహారాజ (విజయ్ సేతుపతి) ఓ సామాన్య బార్బర్. ఓ ప్రమా దం కారణంగా తన బిడ్డ జ్యోతి (సచనా నమిదాస్) నెలల పసికం దుగా ఉన్నప్పుడు భార్య (దివ్య భారతి) మరణిస్తుంది. ఆ ప్రమాదంలో పాప ప్రాణాలతో ఉండటానికి కారణమైన చెత్త బుట్టకు లక్ష్మి అని పేరు పెట్టిన తండ్రి కుమార్తెలు... దేవతను చూసుకున్నట్టు చూసు కుంటారు. స్పోర్ట్స్ క్యాంపు కోసం జ్యోతి వేరే ఊరు వెళ్లిన సమయం లో... ఒక రోజు మహారాజాను చితక్కొట్టిన దొంగలు లక్ష్మిని తీసుకు వెళతారు. దాంతో తన కుమార్తె తిరిగొచ్చే లోపు ఎలాగైనా లక్ష్మిని వెతికి పెట్టమని పోలీసుల దగ్గరకు వెళతాడు. చెత్త బుట్ట పోయిందని చెప్పేసరికి పోలీసులు ఎలా రియాక్ట్ అయ్యారు? ఆ చెత్త బుట్టలో మహారాజ ఏం దాచాడు? ఎలక్ట్రిక్ షాప్ యజమానిగా పగలు మంచి వాడిగా నటిస్తూ రాత్రుళ్లు దొంగతనాలు చేసే సెల్వ (అనురాగ్ కశ్యప్) ముఠాకు, మహారాజ ఇంటిలో లక్ష్మికి సంబంధం ఉందా? నిజంగా లక్ష్మి (చెత్తబుట్ట) కోసమే మహారాజ పోలీసుల దగ్గరకు వెళ్లాడా? మరొక కారణం ఉందా? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

**విశ్లేషణ :** ఏ క్యారెక్టర్ అయినా సరే తన ఇమేజ్ కనపడకుండా ఆ క్యారెక్టర్, దాని తాలూకా లక్షణాలు కనిపించేలా నటించడం విజయ్ సేతుపతిలో గొప్పదనం. 'మహారాజ' మొదలైన కాసేపటికే... హీరో బార్బర్ అంటే ప్రేక్షకులు నమ్మేస్తారు. ఉడుంపట్టు పట్టినట్టు ఏదైనా పట్టుకున్నాడంటే ఎవరి తరం కాదని ప్రేక్షకులూ అంచనాకు వచ్చేస్తారు. ఆ క్యారెక్టర్ అంత బలంగా రిజిస్టర్ అయ్యేలా చేయడంలో విజయ్ సేతుపతి హండ్రెడ్ పర్సెంట్ సక్సెస్ అయ్యారు. అయితే... ఈ సినిమాకు బలం అతని నటన ఒక్కటే కాదు, నితిలన్ సామినాథన్ రచన, దర్శకత్వం సైతం!సినిమా మొదలైన కాసేపటికి 'మహారాజ' గుండెల నిండా కుమార్తెపై అమితమైన ప్రేమ ఉందని అనుకుంటాం. కాసేపటికి అమ్మాయి కోసం ఎంత దూరమైనా వెళ్లే మొండోడు అనుకుంటాం. చెత్తబుట్ట కోసం స్టేషన్ మెట్లు ఎక్కినప్పుడు పిచ్చోడు అనుకుంటాం. చివరకు, ఇటువంటి తండ్రి ప్రతి అమ్మాయికీ ఉండాలని బలంగా కోరుకుంటాం. ప్రారంభం నుంచి చివరి వరకు ప్రేక్షకుల్లో రకరకాల అనుభూతి, భావాలు కలుగుతాయి. అయితే... ఒక్క సందర్భంలోనూ మహారాజ క్యారెక్టర్‌ను జడ్జ్ చేయాలని ఎవరూ అనుకోరు. లక్ష్మిని వెతికి పెట్టమని పోలీసుల దగ్గరకు వెళ్లిన సందర్భం చూసి నవ్వుకుంటాం. తర్వాత ఒకరి తల నరికినప్పుడు షాక్ అవుతాం. ఇంటర్వెల్ తర్వాత ఒక్కో ట్విస్ట్ రివీల్ అవుతుంటే... ఏదో తెలియని ఉద్వేగానికి గురి అవుతాం. కొన్నిసార్లు క్లాప్స్ కొడతాం, ఇంకొన్నిసార్లు విజిల్స్ వేస్తాం. పతాక సన్నివేశాలకు వచ్చినప్పుడు బరువెక్కిన గుండెతో బయటకు వస్తాం. అక్కడ తండ్రీ కుమార్తెల బంధాన్ని చూపించిన విధానం గుండెలకు హత్తుకుంటుంది.

'మహారాజ'లో అడుగడుగునా విజయ్ సేతుపతి నటనతో పాటు దర్శక రచయిత నితిలన్ సామినాథన్ ప్రతిభ కనబడుతుంది. నవ్వించాడు, ఏడిపించాడు, ఫైట్స్‌తో హై ఇచ్చాడు, ప్రారంభం నుంచి ముగింపు వరకు కథతో నడిపించాడు. అన్నిటి కంటే ముఖ్యంగా కథానాయకుడి బలం చూపించడానికి ప్రతిసారీ పదిమందిని కొట్టాల్సిన అవసరం లేదని ఒక్క సన్నివేశం చాలని రెండు మూడు చోట్ల చెప్పిన తీరు బావుంది. నిర్మాతలు సుధన్ సుందరం, జగదీష్ పళనిసామితో పాటు సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్, ఛాయాగ్రాహకుడు దినేష్ పురుషోత్తమన్ నుంచి దర్శకుడికి మంచి మద్దతు లభించింది. టెక్నికల్ పరంగా, ప్రొడక్షన్ వేల్యూస్ పరంగా సినిమా ఉన్నత స్థాయిలో ఉంది.

గులాబీ మొక్కకు అంటు కట్టినట్లు ఒక్కో సన్నివేశాన్ని చాలా పకడ్బందీగా రాసిన దర్శకుడు... నాన్ లీనియర్ స్క్రీన్ ప్లేతో 'వావ్' ఫ్యాక్టర్ అందించారు, మేజిక్ చేశాడు. అయితే... స్లో పేస్ నేరేషన్ కొన్ని సన్నివేశాల్లో కాస్త ఇబ్బంది పెట్టింది. విజయ్ సేతుపతికి తప్ప మిగతా క్యారెక్టర్లకు ఎక్కువ ఇంపార్టెన్స్ ఇవ్వలేదు. అవసరమైన సన్నివేశాల్లోనూ వాళ్లను ఉత్సవ విగ్రహాలను కింద మార్చేశారు. ముఖ్యంగా మమతా మోహన్ దాస్ క్యారెక్టర్. స్క్రీన్ ప్లే కోసం, అప్పటికి ఒక షాక్ ఫ్యాక్టర్ ఇవ్వడం కోసం కొన్ని అనవసరమైన సన్నివేశాలు రాశారు. పాము వచ్చే సన్నివేశం! అంటే... కథానాయకుడి క్యారెక్టర్ సింబాలిజం కోసం ఆ సీన్స్ రాశారు కానీ రిజిస్టర్ కావడం కష్టం. క్లైమాక్స్ ట్విస్ట్ కొందరు ఊహించే అవకాశం ఉంది. ఆ ట్విస్ట్ ఎంత ముందు తెలిస్తే... సినిమా అంత ప్రిడిక్టబుల్‌గా ఉంటుంది మూవీ. దాంతో ఎంజాయ్ చేయలేరు.

విజయ్ సేతుపతి... విజయ్ సేతుపతి... విజయ్ సేతుపతి... సినిమా చూస్తున్నంత సేపూ మక్కల్ సెల్వన్ తప్ప మరొక నటుడి మీదకు చూపు వెళ్లదు. 'మహారాజ' కంటే గొప్పగా విజయ్ సేతుపతి నటించిన క్యారెక్టర్లు, సినిమాలు ఉన్నాయి. కానీ, ఈ ఒక్క సినిమాకు ఆయన తప్ప మరొకరు న్యాయం చేయలేరనేంతలా ఒదిగిపోయారు. ఆ తర్వాత బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ నటన ఆకట్టుకుంటుంది. విలనిజం బావుంది. కుమార్తె రోల్ చేసిన సచనా నమిదాస్ సైతం అద్భుతంగా నటించింది. అభిరామి, మమతా మోహన్ దాస్, నటరాజ్, భారతీ రాజా తదితరులు తమ తమ పాత్రల పరిధి మేరకు నటించారు.ప్రేక్షకులకు ఒకవైపు వినోదం అందించడంతో పాటు మరోవైపు బుర్రకు పదును పెట్టే సినిమాలు చాలా అరుదుగా వస్తాయి. వినోదం అంటే నవ్వడం మాత్రమే కాదు... కథతో పాటు ప్రేక్షకుడు నడవడం, తెరపై ప్రతి సన్నివేశాన్ని అనుభూతి చెందడం! ఒక్క ముక్కలో చెప్పాలంటే... 'మహారాజ' రివేంజ్ డ్రామా. కాస్త స్లోగా ఉంటుంది. కానీ, హండ్రెడ్ పర్సెంట్ సినిమాటిక్ ఫీల్ ఇస్తుంది. పతాక సన్నివేశాల్లో తండ్రులను, అమ్మాయిలను కంటతడి పెట్టిస్తుంది. విజయ్ సేతుపతి నటన, నితిలన్ సామినాథన్ దర్శకత్వం, మరీ ముఖ్యంగా ట్విస్టులు మెప్పిస్తాయి. డోంట్ మిస్ ఇట్.

# సినిమా రివ్యూ



చిరంజీవి కుమార్తె సుష్మితా కొణిదెల, అల్లుడు విష్ణుప్రసాద్ నిర్మించిన కొత్త సిరీస్ 'పరువు'. జీ5 ఓటీటీ వేదికలో శుక్రవారం నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఇందులో నాగబాబు, నివేదా పేతురాజ్, నరేష్ అగస్త్య, ప్రణీతా పట్నాయక్, రమేష్, సునీల్ కొమ్మిశెట్టి ప్రధాన తారాగణం. పవన్ సాధినేని షో రన్నర్ గా రూపొందిన సిరీస్ ఇది. సిద్ధార్థ్ నాయుడు, రాజశేఖర్ వడ్లపాటి దర్శకత్వం వహించారు. ఈ సిరీస్ ఎలా ఉంది? అనేది చూస్తే...

**కథ :** పల్లవి అలియాస్ డాలీ (నివేదా పేతురాజ్) కుటుంబానిది గుంటూరు. వాళ్ళకు కులం పట్టింపులు ఎక్కువ. తమ కులం కాని సుధీర్ (నరేష్ అగస్త్య)ను ప్రేమించిన డాలీ... ఇంట్లో పెద్దలను కాదని హైదరాబాద్ వెళ్లి ప్రేమ వివాహం చేసుకుంటుంది. పెదనాన్న మరణవార్త తెలిసి ఆయన్ను కడసారి చూసేందుకు సొంతూరు ప్రయాణం అవుతుంది. పల్లవి దంపతులను ఆమె బావ చందు (సునీల్ కొమ్మిశెట్టి) పికప్ చేసుకుంటాడు. దారి మధ్యలో వాళ్లకు గొడవ అవుతుంది. సుధీర్ కొట్టిన దెబ్బకు చందు మరణిస్తాడు. చందు శవాన్ని పల్లవి, సుధీర్ దంపతులు ఏం చేశారు? చందును ఎమ్మెల్యే రామయ్య (నాగబాబు) ఏదో చేసి ఉంటాడని అతడి ప్రేయసి స్వాతి (ప్రణీతా పట్నాయక్) ఏం చేసింది? హైదరాబాద్ నుంచి వచ్చేటప్పుడు చందు నాటు తుపాకీ ఎందుకు కొన్నాడు? చందు కోసం పోలీసులు చేసిన దర్యాప్తులో ఏం తేలింది? రామయ్య కోసం పనిచేసే పోలీస్ చక్రవర్తి (రాజ్ కుమార్ కసిరెడ్డి), తక్కువ కులానికి చెందిన పోలీస్ బాబ్జి (మొయిన్) ఏం చేశారు? అనేది సిరీస్ చూసి తెలుసుకోవాలి.

**విశ్లేషణ :** క్షణికావేశం... కోపంలో లేదా భయంలో లేదా అనుమానంతో తీసుకునే నిర్ణయాలు జీవితాలను ఎటువంటి ప్రమాదంలోకి తోస్తాయనేది చెప్పడానికి చక్కటి ఉదాహరణ 'పరువు' వెబ్ సిరీస్. టైటిల్ చూసి స్ట్రీమింగ్ స్టార్ట్ చేసిన వీక్షకులకు తొలుత వచ్చే సన్నివేశాలు పరువు హత్యల నేపథ్యంలో సాగే సిరీస్ అని అర్థం అవుతుంది. అయితే... ఇదొక మర్డర్ మిస్టరీ థ్రిల్లర్ అని తెలియడానికి ఎక్కువ సమయం పట్టదు. కథ, కథనం పరంగా 'పరువు' కొత్తది ఏమీ కాదు. పరువు హత్యల నేపథ్యంలో కొన్ని సినిమాలు వచ్చాయి. ఇప్పుడు సిరీస్ వచ్చింది. స్టోరీతో పాటు స్క్రీన్ ప్లే రొటీన్‌నైనా... క్యారెక్టరైజేషన్లు బలంగా రాసుకోవడంతో పాటు క్యారెక్టర్లు తగ్గ నటీనటులను ఎంపిక చేసుకోవడం వల్ల సన్నివేశాలు ఎంగేజ్ చేశాయి.

కులం గోడలు, పంతాలు పట్టింపులు, అధికారం కోసం నాయకులు చేసే కుట్రలు 'పరువు'లో కనిపిస్తాయి. సిద్ధార్థ్ నాయుడు, రాజశేఖర్ వడ్లపాటి దర్శకత్వంలో గ్రిప్పింగ్ మూమెంట్స్ ఉన్నాయి. రన్ టైమ్ కూడా ఎక్కువ ఉంది. వెబ్ సిరీస్ అంటే బూతులు ఉండాల్సిందేనని అనుకున్నారో? ఏమో? అవసరం లేని చోటు శృతి మించిన సంభాషణలు రాశారు. రన్ టైమ్ తగ్గించి సంభాషణల్లో జాగ్రత్త వహిస్తే బావుండేది.

కులం పట్టింపులు లేని ఈతరం అమ్మాయిగా నివేదా పేతురాజ్ చక్కటి నటన కనబరిచారు. భర్త మీద ప్రేమను, భయాన్ని ఒకేసారి చూపించే సన్నివేశాల్లో నటన బావుంది. నరేష్ అగస్త్య సెటిల్డ్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. రాజకీయ నాయకుడిగా నాగబాబు నటన, ఆ పాత్రకు ఆయన కటౌట్ పర్ఫెక్ట్ యాప్ట్. సునీల్ కొమ్మిశెట్టి నటనతో ఆ క్యారెక్టర్ కొత్తగా కనిపించింది. రాజ్ కుమార్ కసిరెడ్డి, మొయిన్, రమేష్ తమ తమ పాత్రల్లో ఒదిగిపోయారు. ప్రణీతా పట్నాయక్ నటన ఆడియన్స్ గుర్తించేలా ఉంటుంది. ఆమె క్యారెక్టర్ గుర్తుంటుంది.

పరువు హత్య నుంచి మొదలై... మర్డర్ మిస్టరీ మీదుగా పవర్ పాలిటిక్స్ దాటుకుని... కాబోయే భర్త కోసం రాజకీయ నేతపై మహిళ చేసే పోరాటం నుంచి భర్త కోసం కన్న తండ్రిని ఎదిరించిన భార్య తెగువ దగ్గర 'పరువు' ఆగింది. ఎనిమిది ఎపిసోడ్స్ ఉన్న ఈ సిరీస్ లెంగ్తీగా ఉన్నట్టు అనిపిస్తుంది. అయితే... ఒక్కసారి స్ట్రీమింగ్ మొదలు పెడితే చివరి వరకు చూసేలా చేస్తుంది. పరువు... గ్రిప్పింగ్ థ్రిల్లర్. వీకెండ్ వాచ్ లిస్టులో యాడ్ చేయడానికి బెస్ట్ ఆప్షన్.

---




అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'మ్యూజిక్ షాప్ మూర్తి'. ఐదు పదుల వయసులో డీజే కావాలని ప్రయత్నించే ఓ పెద్దాయన కథతో రూపొందిన చిత్రమిది. దర్శకుడు శివ పాలడుగు తెరకెక్కించారు. ఈ సినిమా టీజర్, ట్రైలర్, సాంగ్స్ సినిమాపై క్యూరియాసిటీ క్రియేట్ చేశాయి. సినిమా బాలేకపోతే ఫోన్ చేసి బూతులు తిట్టమని ఏకంగా ఫోన్ నంబర్ ఇచ్చారు అజయ్ ఘోష్. మరి, సినిమా ఎలా ఉంది? బావుందా? లేదంటే ఆయనకు ఫోన్ చేసి బూతులు తిట్టేలా ఉందా? రివ్యూలో చూద్దాం.

**కథ :** మూర్తి (అజయ్ ఘోష్) 30 ఏళ్లుగా వినుకొండలో మ్యూజిక్ షాప్ నడుపుతున్నాడు. సంపాదన లేని ఆ షాప్ ఎందుకు? దండగ పని మానేసి, సెల్ ఫోన్ షాప్ పెడితే నాలుగు డబ్బులు వస్తాయని, ఎదిగే పిల్లల చదువు %ఽ% బాధ్యతలు దృష్టిలో పెట్టుకోమని భార్య జయ (ఆమని) వద్దని గొడవ పెట్టినా వినిపించుకోడు. మ్యూజిక్ షాప్ వదిలిపెట్టడు. ఒక కుర్రాడు ఇచ్చిన సలహాతో డీజే కావాలని అనుకుంటాడు. అమెరికాలో చదువుకుని వచ్చిన అమ్మాయి అంజనా (చాందినీ చౌదరి) సాయంతో డీజే నేర్చుకుంటాడు. అయితే... వాళ్లిద్దరి గురు శిష్యుల సంబంధాన్ని ఇరువురి కుటుంబ సభ్యులు తప్పుగా అర్థం చేసుకుంటారు. డీజే అయితే విషయం తాగి చచ్చిపోతానని మూర్తికి జయ వార్నింగ్ ఇస్తుంది. మూర్తి గురించి అంజనాను తండ్రి ప్రశ్నిస్తాడు. ఇంట్లో పరిస్థితుల వల్ల మూర్తి డీజే వదిలేయాలని నిర్ణయించుకుంటాడు. దాంతో అతనికి, ఆంజనాకు మనస్పర్థలు వస్తాయి. ఆ తర్వాత ఏమైంది? పోలీసులు మూర్తిని ఎందుకు అరెస్టు చేశారు? పెళ్ళాం పిల్లల్ని వదిలేసి వినుకొండ నుంచి హైదరాబాద్ మూర్తి ఎందుకు వెళ్ళాడు? అతడు డీజే అయ్యాడా? లేదా? అంజనా ఏం అయ్యింది? చివరకు ఇద్దరూ ఏం చేశారు? కుటుంబ బాధ్యతలు మూర్తిని ఏం చేశాయి? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

**విశ్లేషణ :** ప్రతి ఒక్కరికి ఏదో ఒక డ్రీమ్ ఉంటుంది. అయితే... ఆ కలను సాకారం చేసుకునే దిశగా అడుగులు వేయడానికి కొందరికి కుటుంబ బంధాలు, బరువు బాధ్యతలు అడ్డు వస్తాయి. అవన్నీ తీర్చిన తర్వాత కొత్త ప్రయత్నం చేయడానికి, కలలు సాకారం చేసుకోవడానికి వయసు అడ్డంకిగా అనిపించి వెనకడుగు వేస్తారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి వ్యక్తి కొత్త అడుగులు వేయవచ్చని స్ఫూర్తినిచ్చే సినిమా 'మ్యూజిక్ షాప్ మూర్తి'.

కాలంతో పాటు కథలు, కథానాయకుడి పాత్రలు మారుతున్నాయని చెప్పడానికి చక్కటి ఉదాహరణ 'మ్యూజిక్ షాప్ మూర్తి'. కెరీర్ అంటే 20 ఏళ్లలోనే కాదు, 60లలో మొదలు పెట్టవచ్చని ఆ మధ్య వచ్చిన 'పంచతంత్రం'లో బ్రహ్మానందం పాత్ర చెబుతుంది. 'మ్యూజిక్ షాప్ మూర్తి'లోనూ అటువంటి సందేశం ఇచ్చారు. కానీ, ఇక్కడ కథానాయకుడి క్యారెక్టర్ వేరు, కథా నేపథ్యం వేరు, పరిస్థితులు వేరు. 'మ్యూజిక్ షాప్ మూర్తి'లో మీకు సగటు సినిమా హీరో లేడు, కనిపించడు. పరిస్థితుల కారణంగా, తప్పనిసరి పరిస్థితుల్లో రొటీన్ లైఫ్ స్టైల్‌కు బతుకు బండి నెట్టుకొస్తున్న తండ్రి లేదంటే మనకు తెలిసిన అంకుల్ ఎవరో ఒకరు కనిపిస్తారు. ఆ పాత్రకు గానీ, కథకు గానీ కమర్షియల్ హంగులు అద్దడానికి దర్శకుడు ప్రయత్నించలేదు. వీలైనంత సహజంగా చూపించారు. పిల్లల భవిష్యత్ కోసం భర్త మెరుగైన సంపాదన వైపు అడుగులు వేయాలని కోరుకునే భార్య పాత్ర రొటీన్ అనిపించవచ్చు. గతంలో భర్తను తక్కువ చేసి మాట్లాడిన కొన్ని పాత్రలు గుర్తుకు రావచ్చు. కానీ, అందులోనూ ఓ నిజాయతీ ఉంది. అమెరికా నుంచి తిరిగొచ్చి నచ్చిన పని చేయాలని కలలు కనే చాందినీ చౌదరి పాత్రను... ఆమె పట్ల తండ్రి, స్నేహితుడు ప్రవర్తించే విధానం ద్వారా సమాజంలో పోకడల్ని సున్నితంగా ఎత్తి చూపారు.

మూర్తి (అజయ్ ఘోష్) కుటుంబ నేపథ్యం గానీ, భార్య పిల్లలతో సన్నివేశాలు గానీ అంత ఆసక్తిగా అనిపించవు. అయితే... అంజనా (చాందినీ చౌదరి)తో పరిచయం, ఆ తర్వాత వచ్చే సన్నివేశాలు కథలో వేగం పెంచాయి. కన్న కుమార్తె అని కూడా చూడకుండా అంజనా మీద తండ్రి (భానుచందర్) మాట్లాడిన మాటలు అతడిపై అసహ్యం కలిగేలా చేస్తాయి. మూర్తి హైదరాబాద్ వెళ్లిన తర్వాత కథ మరో మలుపు తీసుకుంటుంది. ఒక వయసు వచ్చాక ఉద్యోగాలు రావడం ఎంత కష్టమనేది కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. ఆ వయసులో కొత్తగా కెరీర్ స్టార్ట్ చేయాలనుకునే వాళ్ల కంటే పరిస్థితుల ప్రభావం వల్ల, జీవితంలో పరిస్థితుల వల్ల పెద్దవాళ్లు ఉద్యోగం కోసం తిరగాలంటే అంత కష్టపడాలా? అని ఆలోచన కలిగేలా చేస్తుంది. మూర్తి సక్సెస్‌తో కథకు శుభం కార్డు వేస్తే రెగ్యులర్, రొటీన్ అనిపించేది! కానీ, దర్శకుడు ఆ తర్వాత ముందుకు నడిపిన కథ కంటతడి పెట్టిస్తుంది.

'మ్యూజిక్ షాప్ మూర్తి'లో సాంగ్స్, రీ రికార్డింగ్ ఓకే. అయితే... డీజే బ్యాగ్రౌండ్ కనుక మరింత ట్రెండీగా, కాంటెంపరరీగా ఉండాలి. మ్యూజిక్‌లో ఆ పంచ్ మిస్ అయ్యింది. సినిమాటోగ్రఫీ, ప్రొడక్షన్ వేల్యూస్ కథకు తగ్గట్టు ఉన్నాయి. సినిమా ప్రారంభంలో కాస్త ట్రిమ్ చేస్తే ఇంకా బావుండేది. రన్ టైమ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సింది.

అజయ్ ఘోష్, చాందినీ చౌదరి, ఆమని... ముగ్గురూ టాలెంటెడ్ ఆర్టిస్టులు. కథ, తమ పాత్రలకు తగ్గట్టు బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. చాందినీ చౌదరి కథానాయికగా చేస్తూ... ఇటువంటి రోల్స్ యాక్సెప్ట్ చేయడం అభినందించదగ్గ విషయం. కథలో ఆవిడ మెయిన్ లీడ్. కానీ, హీరోయిన్ కాదు. హీరోను గైడ్ చేసే క్యారెక్టర్. అందులో కమాండబుల్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. 'పుష్ప', 'మంగళవారం', ఇంకా పలు హిట్ సినిమాల్లో చేసిన క్యారెక్టర్లతో పోలిస్తే... అజయ్ ఘోష్ సెటిల్డ్ పెర్ఫార్మన్స్ చేశారు. అటు విలనిజం గానీ, ఇటు కామెడీ గానీ కనపడనివ్వకుండా జాగ్రత్త పడ్డారు. భాను చందర్ నటన ఓకే.

కెరీర్ పట్ల డైలమాలో ఉన్న యువతకు క్లారిటీ ఇవ్వడంతో పాటు మనసుకు నచ్చిన పనిలో ఉన్నత స్థాయికి వెళ్లేలా ప్రయత్నించాలని చెప్పే సినిమా 'మ్యూజిక్ షాప్ మూర్తి'. మనసుకు నచ్చిన పని మొదలు పెట్టడానికి వయసు అడ్డంకి కాదని పెద్దలకు చెప్పే సినిమా. కెరీర్, ఫ్రెండ్షిప్ విషయంలో అమ్మాయిలను జడ్జ్ చేయకూడదని చెప్పే సినిమా. 'మ్యూజిక్ షాప్ మూర్తి' రెగ్యులర్ సినిమా కాదు. అయితే... రెగ్యులర్ సినిమాల్లో ఉండే కామెడీ, ఎమోషన్స్, సాంగ్స్ ఉన్నాయి. సినిమాలో కొంత ల్యాగ్ ఉంది. కానీ, ఎంటర్టైన్ చేస్తుంది. వినోదంతో పాటు సందేశం ఇచ్చే సినిమా. డిఫరెంట్ మూవీస్ కోరుకునే ప్రేక్షకులకు బాగా నచ్చుతుంది. ఎటువంటి అసభ్యతకు తావులేని క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇది. హ్యాపీగా ఫ్యామిలీతో కలిసి చూడవచ్చు.

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)

నిర్వహణ :
స్వర్ణకంకణ సన్మానిత, జ్యోతిష్య చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా॥ఈడ్పుగంటి పద్మజారాణి
91 9849250852,
91 7506976164
padma.suryapaper@gmail.com



# 16.6.2024 నుంచి 22.6.2024 వరకు



## మేష రాశి

అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

వారం ప్రారంభంలో పోటీలలో నెగ్గుతారు. వృత్తిపరమైన అభివృద్ధి. క్రీడాకారులకు అనుకూలం. ముఖ్య విషయాలలో సహాయ సహకారాల కోసం రాజకీయ నాయకులను సంప్రదిస్తారు. సోదరుల సహకారాన్ని కోరుకుంటారు. గృహ వాతావరణం, సంతానం విద్య కొంత చికాకుగా ఉన్నప్పటికీ సమయం స్ఫూర్తిగా అన్నిటిని అధిగమిస్తారు.దూర ప్రదేశాలకు ప్రయాణాలు. వృత్తిపరంగా భాగస్వామికి అనుకూలంగా ఉంటుంది. కుటుంబ వ్యక్తులతో ఘర్షణ రాకుండా జాగ్రత్త వహించాలి. కొలీగ్స్, మహిళ అధికారులతో విభేదాలు రాకుండా, వృత్తిపరంగా చికాకు లేకుండా, ముందుకు వెళ్లాలి. నూతన బాధ్యతలు శ్రమ అధికము. వృత్తిపరంగా గుర్తింపు గౌరవం. పెద్దల సహకారం. తండ్రి గారి ఆరోగ్య శ్రద్ధ అవసరం. ఆకస్మిక ఖర్చులు అధికం.



## వృషభరాశి

కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభంలో దూర ప్రదేశాల్లో ఉండే తండ్రికి సంబంధించిన బంధువుల వైపు నుండి సమాచారాలు సలహాలు చికాకు తెప్పిస్తాయి. కుటుంబ సభ్యులకు సంబంధించి ముఖ్యంగా సంతానపరమైన విద్యా, ఆరోగ్య సంబంధిత ఆందోళన కొంచెం అధికంగా ఉంటుంది. మీరు చేస్తున్న ఆలోచనలు మీకే వ్యతిరేకంగా అనిపిస్తాయి. ఇమ్యూనిటీ పెంచుకోవాలి ఆరోగ్యం మీద తగిన శ్రద్ధ అవసరము. వృత్తి పరంగా అధిక బాధ్యతలు శ్రమ. నిద్రలేమి. భాగస్వామ్య వ్యవహారాలు, భాగస్వామికి సంబంధించిన ప్రయాణాలు, సంతాన సంబంధ అంశాలు, వృత్తిపరమైన బాధ్యతలు, వ్యక్తిగత ఆరోగ్యం, రుణాలకు సంబంధించిన విషయాలు, ఇన్సూరెన్స్ మొదలు పెట్టుబడులకు సంబంధించిన విషయాలు, ఉన్నత అధికారులతో వ్యవహారాలు,



## మిధున రాశి

మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. ఆకర్షణీయంగా మాట్లాడి అందరిని ఆకట్టుకుంటారు. సంతా నానికి సంబంధించి విద్య పరంగా ఖర్చులు ఉంటాయి. బంధువులు వస్తారు. తల్లి ఆరోగ్యం మీద ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారు గృహ వాహన సంబంధ విషయాలలో ఖర్చులు అధికంగా ఉంటాయి. మీ వద్ద ముందు రుణములు తీసుకున్న వారు చెల్లించడంలో జాప్యం ఉంటుంది. ఆలోచనలు ఘర్షణగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుకుంటారు, దూర ప్రదేశాల నుంచి ఆహ్వానాలను అందుకుంటారు. విద్యార్థులు పోటీలకు సిద్ధమవుతారు. జీవిత భాగస్వామికి వృత్తిపరంగా నూతన అవకాశాల కోసం చేసే ప్రయత్నాలు కొంతవరకు ముందుకు వెళ్తాయి.



## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో వృత్తి పరంగా దూర ప్రదేశాలలో చేసే ప్రయత్నాలలో నూతన అవకాశాలు. మిత్రులు సహకారాన్ని ఆశిస్తారు. భూమి మొదలైన వాటి మీద పెట్టుబడుల కోసం ఆలోచనలు చేస్తారు. నూతన వ్యక్తులను నమ్మి నిర్ణయాలు తీసుకోవద్దు. అమ్మకం కొనుగోలు విషయాలలో ఆచితూచి వ్యవహరించాలి.క్రీడలలో అభిరుచి పెరుగుతుంది. ఘర్షణ మనశ్శాంతి తగ్గుదల. వాహనాల నడిపేవారు తగిన శ్రద్ధ తీసుకోవాలి. తోబుట్టువులు సహకారం, దూర ప్రయాణాలు ఆలోచన చేస్తారు. సంతానం విద్యాపరంగా కొత్త నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళ్ళడానికి ప్రయత్నాలు చేస్తారు. విద్యార్థులకి కోరుకున్నచోట సీటుకి అవకాశాలు. చివరిలో జీవిత భాగస్వామికి వృత్తిపరమైన మార్పులు, వారి ఆరోగ్యం పట్ల మీరు శ్రద్ధ వహిస్తారు.ఆర్థికంగా అభివృద్ధి .



## సింహ రాశి

మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలో మాటల వల్ల కుటుంబ వ్యక్తుల మధ్య వాతావరణం ఘర్షణాత్మకంగా ఉంటుంది. ఖర్చులు కొంత అధికంగానే ఉండొచ్చు అపార్థం రాకుండా జాగ్రత్త వహించాలి. వృత్తికి సంబంధించిన విషయాలలో మిత్రుల సహకారం, సలహా సంప్రదింపులు కొంతవరకు ఊరట కలిగిస్తాయి. కమ్యూనికేషన్ బాగుంటుంది. రచయితలకు జర్నలిస్టులకు కొంత గుర్తింపు. వృత్తిపరమైన ఆదాయాన్ని అందుకుంటారు. నూతన పరిచయాలు. మధ్యవర్తిత్వం వహించడం జాగ్రత్తలు తీసుకోవాలి. దగ్గర ప్రయాణాలు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. విద్యార్థులకు కొంత శ్రమ మీద అనుకూలం. తల్లితండ్రులు తగినట్లుగా సహకరిస్తారు. ఆర్థిక విషయాలలో కొంత మెరుగు. కుటుంబ సభ్యులకు దూర ప్రదేశాలలో వృత్తిపరంగా నూతన అవకాశాలు.



## కన్యా రాశి

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలోస్వార్థ రహితముగా ఇతరులకు సలహాలు ఇవ్వడం వల్ల మీ గౌరవం అధికము అవుతుంది. కుటుంబ వాతావరణం బావుంటుంది. విదేశాలలో ఉండే సంతానం సహకరిస్తారు. స్వవిషయాల మీద శ్రద్ధ అధికంగా తీసుకుంటారు. అయినప్పటికీ మాటల వల్ల అపార్థాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలిఆత్మ విశ్వాసం పెరుగుతుంది.మీ తండ్రి గారికి గౌరవం కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. వారి సహకారం మీకు అందుతుంది. మిత్రులు తోబుట్టువుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. నూతన వస్త్ర ఆభరణ లాభాలు. ఖరీదైన నూతన వాహన కొనుగోలు కొరకు ఆలో చనలు. దీర్ఘకాలికి పెట్టుబడుల ఆలోచనలు చేస్తారు, సోదరు వర్గంతో ఘర్షణ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, గవర్నమెంట్ వృత్తులలో ఉండే వారికి ఉన్నత అధికారులతో చర్చలు



## తులారాశి

చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో, కుటుంబ అవసరాలకి, ఆధ్యాత్మిక పరమైన ప్రయాణముల కొరకు, వస్తువులు కొనడానికి వెచ్చిస్తారు. వ్యక్తిగత శ్రద్ధ కొరకు, విషయాలకై ఆలోచనలు చేస్తారు. దూర ప్రదేశ ఆత్మీయుల కోసం ఖర్చులు అధికంగా ఉంటాయి. తల్లిని సంప్రదిస్తారు. బంధువులను కలుస్తారు. ఉద్వేగాలని అదుపు చేసుకోవాలి. వారం మధ్యలో విద్యార్థులకు అధిక శ్రమ, ఉన్నత విద్యకి ప్రయత్నం చేసే వారికి శ్రమానంతరం అవకాశాలు, ఆరోగ్యం శ్రద్ధ అవసరం, ఆకస్మిక ఖర్చులు, దూర ప్రయాణాలు పెద్దలని గురువుల్ని కలవడం, నూతన అంశాలను తెలుసుకుంటారు. విరాళాలు ఇస్తారు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. సంఘంలో గుర్తింపు గౌరవం మీ బాధ్యతను పెంచుతుంది. ప్రయాణాలలో నూతన పరిచయాలు.



## వృశ్చిక రాశి

విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

ఈ రాశి వారికి వారం ప్రారంభంలో ఆకస్మిక ధన లాభం. ఎదురుచూస్తున్న ఒక ఆహ్వానాన్ని అందుకుంటారు. కమ్యూనికేషన్ వల్ల లాభం ఉంటుంది. ఇతర దేశంలో ఉండే మిత్రుల వల్ల లాభదాయకంగా ఉంటుంది. ఆత్మీయుల సహకారం. బాగుంటుంది, దగ్గర ప్రయాణాలు ఆనందాన్ని కలిగిస్తాయి. సంతానం అభివృద్ధికరంగా ఉంటుంది. సోదరులు సహకరిస్తారు. జర్నలిస్టులకు బాగుంటుంది. వ్రాతలకు తగిన గుర్తింపు గౌరవం లభిస్తుంది ప్రయాణాలు బాగుంటాయి. వారం మధ్యలో భాగస్వామ్య వ్యవహారాలలో కొంత చికాకులు మానసిక ఆందోళన. కుటుంబ అంశాలలో స్నేహితుల సహకారం. పూర్వం పెట్టుబడులు తిరిగి రావడం కష్టం. నమ్మిన ఆత్మీయులతో ఘర్షణ. వ్యక్తిగత ఆకర్షణ పెరుగుతుంది. గృహ వాతావరణం ఘర్షణాత్మకంగా ఉన్నప్పటికీ మీ సమయస్ఫూర్తితో సమస్యలను అధిగమిస్తారు.



## ధనస్సు రాశి

మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరషాఢ 1వ పాదము

వారం ప్రారంభంలో వృత్తి పరంగా ఆదాయ అభివృద్ధి పరంగా ఉంటుంది కుటుంబంలో వ్యక్తులకి దూర ప్రదేశాలలో వృత్తి కొరకు చేసే ప్రయత్నాలు కొంతవరకు ఫలిస్తా యి. మధ్యలో భూమి స్థిరాస్తులకు సంబంధించిన పెట్టిన పెట్టుబడుల మీద ధనాన్ని అందుకుంటారు. కుటుంబ ఆదాయం అభివృద్ధికరంగా ఉంటుంది. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. పోటీలలో ఆశించిన ఫలితాలు లభిస్తాయి. కుటుంబ వ్యక్తుల సహకారం ఆనందాన్ని కలిగిస్తుంది. వారం చివరిలో వృత్తిలో బాధ్యతలు అధికంగా ఉంటాయి. భాగస్వామ్య వ్యవహారాలలో ఘర్షణాత్మకంగా ఉంటుంది. సంతానానికి విద్యకి సంబంధించి ఆలోచన, వారికి సంబంధించిన పోటీలలో శ్రమతో నెగ్గుతారు. విద్యార్థులకు హాస్టల్ వసతి కొరకు చేసే ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి.



## మకర రాశి

ఉత్తరషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభంలోదూర ప్రయాణానికి సంబంధించి ఏర్పాటు చేసుకుంటారు. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన చేస్తారు. దూర ప్రదేశాల నుంచి వ్యక్తిగత అంశాలకు సంబంధించిన విషయాలలో ఆశించిన విషయాన్ని అందుకుంటారు. వ్యక్తిగత గౌరవము శ్రద్ధ పెరుగుతాయి. పుణ్యబలాన్ని పెంచుకుంటారు. మధ్యలో పోటీలలో నెగ్గుతారు వృత్తి కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఊహించని అవకాశాలు ఆనందాన్ని కలిగిస్తాయి. సంతనానికి సంబంధించిన విషయాలు, వారి ఉన్నత విద్యకు సంబంధించిన అంశాలు ఘర్షణాత్మకంగా ఉన్నప్పటికీ ఆశించిన ఫలితాలు అందిస్తాయి. గురువులను సంప్రదిస్తారు. వ్యక్తిగత ఆకర్షణ గౌరవం శ్రద్ధ. ఖర్చులు అధికంగా ఉంటాయి. దూర ప్రదేశాలలో ఉండే తోబుట్టువులతో సంప్రదింపులు చేస్తారు.



## కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో అధిక ఖర్చులు, ముఖ్య విషయాలలో, నిర్ణయాలలో ఇబ్బందులు ఆరోగ్యానికి సంబంధించి శ్రద్ధ తీసుకుంటారు. ప్రయాణాలు వాయిదాలు, చికాకును కలిగిస్తాయి. సంతానానికి నూతన వృత్తికి అవకాశాలు. దూర ప్రదేశంలో ఉండే బంధువులు ఇంటికి వస్తారు. మిత్రులతో కలిసి సమావేశాలు. కొత్త వ్యక్తులతో పరిచయాలు చేసుకునేటప్పుడు ఆచితూచి వ్యవహరించాలి. పెద్దలను సంప్రదిస్తారు. తండ్రికి సంబంధించిన ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ, వారి వ్యక్తిగత గౌరవం అధికంగా ఉంటుంది. సమాజ సేవ చేస్తారు. గృహ వాహన విద్య విషయాలలో కొంతమేర ఖర్చు అధికం. భాగస్వామ్య వ్యవహారాలలో కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. వృత్తిపరంగా బాధ్యతలు శ్రమ బడలిక అధికంగా ఉంటాయి. సమయానికి ఆహార స్వీకరణ, తగిన విశ్రాంతి అవసరము.



## మీనరాశి

పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో ప్రయాణాలు కొరకు ఆలోచనలు చేస్తారు. స్నేహితులతో లాభ ప్రధముగా నిర్ణయాలు తీసుకుంటారు. గుర్తింపు గౌరవం కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి విదేశాల నుంచి ఒక వార్త ఆహ్వానాన్ని అందుకుంటారు. సంఘ సేవ చేస్తారు. భాగస్వామి వ్యవహారాలలో ఒక నిర్ణయానికి వస్తారు. భూమికి సంబంధించిన విషయాలలో పెట్టుబడుల నిమిత్తం ఆలోచనలు, తోబుట్టులతో ఘర్షణ రాకుండా జాగ్రత్తలు, తీసుకోవాలి. మిత్రులతో మాటల వల్ల అపార్థాలు రాకుండా ఆచితూచి వ్యవహరించాలి. జీవిత భాగస్వామికి గుర్తింపు గౌరవం. వృత్తిలో మార్పులు. కుటుంబ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. తండ్రి గారి సహకారం బాగుంటుంది. వృత్తికి సంబంధించి సమాచారాన్ని అందుకుంటారు.


గరిమా చౌహాన్